నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
19 నవంబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




### ఉనికి కోసం.. విలవిల లాడుతోన్న

# కాంగ్రెస్..

- కార్యకర్తలు ఉన్నా..నాయకులే సున్నా
- దశాబ్దకాలం జిల్లాలో తిరుగులేని ఆధిపత్యం
- ఉనికి కోసం కాంగ్రెస్‌కు ఊపిరి పోస్తున్న నేతలు
- తెలంగాణా కాంగ్రెస్ గెలిస్తే ఏపిలో కొద్దిగా జీవం
- ఏపిలో 2024 లోనైనా పునర్జీవం వస్తుందా

130 ఏళ్ళ చరిత్ర.. ఉద్దండ నేతలు ఉన్న పార్టీ.. అంతర్ఘత ప్రజాస్వామ్యం.. తిరుగులేని స్వేచ్ఛ.. పెద్దాచిన్నా తారతమ్యం లేదు.. తప్పును తప్పుగా ఎంచడం క్షేత్ర స్థాయి లక్షణం.. అధికారంలో ఉన్నప్పుడు కన్ను మిన్ను కాసరాదు.. రాష్ట్రాలను కలపాలన్న

మిగతా 3వ పేజీలో

అంతర్ఘత ప్రజాస్వామ్యం.. తిరుగులేని స్వేచ్ఛ.. పెద్దాచిన్నా తారతమ్యం లేదు.. తప్పును తప్పుగా ఎంచడం క్షేత్ర స్థాయి గుణం..ఇక్కడే నాయకగణం హీనదశకు చేరుకుంది.ఈ ఫలితాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా అనుభవిస్తోంది. సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌ను విడదీసి ఆంధ్రలో ఉనికి లేకుండా చేసుకున్న కాంగ్రెస్ మళ్ళీ పునర్జీవం కోసం ఆరాట పడుతోంది. కార్యకర్తలు ఉన్నా..నాయకులే సున్నా..అన్నట్లు కాంగ్రెస్ ఉంది. అయితే ఇప్పటికీ కాంగ్రెస్‌ను వీడలేని అనేక మంది కాంగ్రెస్ ఉనికిని చాటుతునే ఉన్నారు. దశాబ్దకాలం క్రితం ఉమ్మడి గుంటూరు జిల్లాలో తిరుగలేని ఆధిపత్యం చూపిన కాంగ్రెస్.. ప్రస్తుతం ఉనికి కోసం విలవిలలాడుతోంది.

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా







### ఎస్టీలపై దాడులు చేస్తే

# కఠిన చర్యలు తీసుకోండి

**పోలీసులను ఆదేశించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర నాయక్ ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరానికి చెందిన గిరిజన మహిళ కేతవత్ రోజా బాయి పై ఇద్దరు వ్యక్తులు అనుచితంగా ప్రవర్తించి దాడి చేయటం అమానుషం అని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా ప్రభుత్వం, పోలీస్ అధికారులు, జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు.గుంటూరు మిర్చియార్డులో దాడికి గురైన గిరిజన మహిళ కేతవత్ రోజా బాయిను నల్లచెరువు సమీపంలోని వర్కర్స్ కాలనీ రెండవ లైనులో అమె నివాసంలో శనివారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పరామర్శించారు. సంఘటన జరిగిన వివరాలను భాదిత మహిళ నుంచి ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ తెలుసుకొని, నమోదు చేసిన కేసు పురోగతి గురించి పోలీసు అధికారులతో మాట్లాడారు. స్థానికంగా ఉన్న గిరిజన మహిళలతో వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల

మిగతా 3వ పేజీలో



## గుంతల పిడుగురాళ్ల కు దారేదంటున్న టిడిపి, జనసేన



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్:ఈరోజు గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది అనే కార్యక్రమం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జనసేన,టిడిపి పిలుపుమేరకు జనసేన, టిడిపి సంయుక్త ఆధ్వర్యంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి దారేది కార్యక్రమంలో భాగంగా జానపాడు రోడ్డులోని ఆక్స్ఫర్డ్ వద్ద గుంతలు పడ్డ రోడ్ల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన, టిడిపి నాయకులు మాట్లాడుతూ నేడు ఆంధ్ర ప్రదేశ్ లో రోడ్లు ఎక్కడ ఉన్నాయో వెతుక్కునే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని,పక్క రాష్ట్ర సీఎంలు సైతం ఆంధ్ర ప్రదేశ్ రోడ్ల గురించి కామెంట్ చేయటం,ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పని తీరును గుర్తు చేస్తుందని మండిపడ్డారు.రానున్న రోజుల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో జనసేన,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



రెంటచింతల, మేజర్‌న్యూస్: గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రమైన రెంటచింతల లోని శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఆర్.రాజ్ కిశోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం– పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత అంశంపై వ్యాసరచన పోటీలతో పాటు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.పోటీలలో స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ ,లూథరన్ గర్ల్స్ హైస్కూల్, అల్ఫోర్స్ స్కూల్ చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ యువత సర్వతో ముఖాభివృద్ధికి గ్రంధాలయాలు దోహదపడుతున్నాయన్నారు. విజ్ఞానానికి, విరామకాల సద్వినియోగానికి, విశేష జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు మానవ జీవితంలో విడదీయరాని సంబంధం కలిగి ఉన్నాయన్నారు.నేటి ఆధునిక యుగంలో సౌకర్యాలు ఎన్ని పెరిగినా విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు విజ్ఞాన పెంపునకు గ్రంథాలయాలయే ప్రధాన ఆధారంగా ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది కమల తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ “దిశ”



నూజెండ్ల, మేజర్‌న్యూస్: మహిళల రక్షణ కోసం వైసీపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా దిశ చట్టాన్ని తీసుకొచ్చిందని అయినవోలు ఎస్సై అనిల్ కుమార్ అన్నారు.దిశ యాప్ డౌన్‌లోడ్‌పై ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని అయినవోలు గ్రామ సమీపాన శుక్రవారం చేపట్టారు. మండలంలో మొత్తం సుమారు 769 మంది మహిళలు, విద్యార్థులు, బాల బాలికలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్, వారి సిబ్బందిపాల్గొన్నారు.

# పురుగు మందులను తరలిస్తున్న ఆటో సీజ్

**రూ.3.20 లక్షల విలువ ఉంటుందని అధికారుల అంచనా...**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: గుంటూరు నుండి సత్తెనపల్లి కి వస్తున్న ఆటోను కంటిపూడి గ్రామం వద్ద ఆపి అందులో ఉన్న అనధికార స్టాక్స్ పురుగు మందులను సత్తెనపల్లి సబ్– డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జీ) యస్ శ్రీధర్ రెడ్డి గుర్తించి పురుగు మందులను సీజ్ చేశారు.సీజ్ చేసిన పురుగు మందులు వివరాలు:

1) బాయర్ కంపెనీ వారి లుడీస్ (టెంబోట్రిన్ )–80 బాటిల్స్ విలువ: రూ. 94230/–

2) ఎఫ్ఎంసీ కంపెనీ వారి మార్షల్ (క్యాబోసుల్ఫాన్ )– 230 లీటర్లు

విలువ: రూ. 2,26,279/– మొత్తం విలువ

రూ. 3,20,509/– పరిమాణం:239 లీ....

ఇదిలా ఉండగా బేయర్ కంపెనీ, ఎఫ్ఎంసీ కంపెనీ పురుగు మందుల వారు, తమకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి కంపెనీలకు సంబందించిన పురుగు మందులను వేరే రాష్ట్రాల నుండి అనధికార స్టాక్స్ తీసుకువస్తున్నారని తెలియ చేశారని సత్తెనపల్లి ఏడిఏ యస్ శ్రీధర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. దీంతో గుంటూరు నుండి సత్తెనపల్లి కి వస్తున్న ఆటోను కంటిపూడి గ్రామం నందు ఆపి అందులో ఉన్నటువంటి అనధికార స్టాక్స్ పురుగు మందులను తన సిబ్బందితో కలిసి గుర్తించి, పురుగు మందులను సీజ్ చేయటం జరిగిందని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సీజ్ చేసిన పురుగు మందుల నుండి నాణ్యతా పరీక్షల నిమిత్తం ఒక్కొక్క బ్యాచ్ నుండి ఒక శాంపిల్ సేకరించి లాబ్ నకు పంపించడం జరిగిందన్నారు. ఆ తర్వాత సీజ్ చేసిన పురుగు మందులను తగు భద్రతా నిమిత్తం సత్తెనపల్లి మార్కెట్ యార్డు లో ఉన్న జీడీసీఎంస్ వారి వద్ద ఉంచి.. ఈ విషయం ను సేఫ్ కస్టడీ ఆర్డర్ కొరకు కోర్టు నకు సమర్పిచడమైందని శ్రీధర్ రెడ్డి వివరించారు.

## అచ్చంపేటలో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది కార్యక్రమం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అచ్చంపేట మండల కేంద్రంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది అనే కార్యక్రమాన్ని మాదిపాడు రోడ్ లోని భారత పెట్రోల్ బంకు నుండి అచ్చంపేట మెయిన్ రోడ్డు రాగి చెట్టు మీదగా ఆంజనేయ స్వామి విగ్రహం వరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతల మయంగా మారాయని, కనీసం మరమ్మత్తులకు కూడా నోసుకోని విధంగా ప్రమాద భరితంగా మారాయి అన్నారు. సీఎం జగన్ తన అసమర్ధ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి అంధకార మయంగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల శ్రీనివా సరావు, మండల పరిశీలకులు బత్తుల వెంకట్రావు ,మండల తెలుగు యువత అధ్యక్షులు పొన్నేకంటి రవి వెనిగళ్ళ కోటయ్య తాళ్లూరు సుబ్బారావు షేక్ కాసుల ఎడ్లపల్లి బుచ్చిబాబు రేపుడి తామస్ రాయుడు సుబ్బారావు నెల్లూరు వెంకటయ్య యేసు పోగు నాగయ్య నల్లబోతు హరిబాబు కోట చంటి నెల్లూరు శ్రీనివాసరావు కొమ్మ వారపు దెబ్బయ్య, సందెపోగు,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత స్థితికి ఎదగడానికి బాటలు వేసుకోండి




సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: బాల, బాలికలు వారికి ఉన్నటువంటి హక్కులు అవకాశాలను అర్థం చేసుకొని ఉన్నతమైన స్థితికి ఎదగటానికి మంచి బాటలు వేసుకోవాలని ధూళిపాళ్ల ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల ఎంపీపీ ఎస్ పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించా రు. దళిత బహుజన రీజినల్ కో–ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ... “బాల్యంలో పెళ్లిళ్లు భావితరాలకు ఉరితాళ్ళు”, “బాల్యవి వాహాలు అంతం చేద్దాం” అంటూ నినాదాలు చేశారు. భారత ప్రభుత్వం చట్ట ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు లోపు మగ పిల్లలకు 21 సంవత్సరాలలోపు వయసు ఉన్న వారికి పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, పిల్లలు బాగా చదువుకొని ఉద్యోగాలు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలని, పెళ్లిళ్లు చేసుకుంటే సరైన నిర్ణయా లు తీసుకోలేరని తెలియజేశారు. ప్రభు త్వం కేజీ నుండి పీజీ వరకు చదువుకునే సమయంలో అమ్మబడి, పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజన పథకం లాంటి అవకాశాలు కల్పించినప్పుడు ఈ అవకాశాన్ని బాలలు ఉపయోగించు కొని వారు బాగా చదువుకొని మంచి భవిష్య త్తుకు అవకాశం ఉంటుందని వివరించా రు. అవగాహన ర్యాలీ కార్యక్రమంలో స్కూలు టీచర్స్ దాసరి కమల, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోడ ప్రతులు ఆవిష్కరణ



వినుకొండ, మేజర్‌న్యూస్: శ్రీనివాస్ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారంస్వామి వారికి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య,తో పాటుగా కమిటీ సభ్యులు, అర్చకులు శ్రవణ్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు శ్రీవారికి అర్చన బాల భోగము ఎనిమిది గంటలకు ద్రవ్యశుద్ధి ఆరాధన మహోత్సవం 8:45 నిమిషాలకు యాగశాల ప్రవేశం రుత్విక్ మరణం శ్రావణ నక్షత్ర శ్రీవారి మూల మంత్ర హోమం 108 తామర పుష్పాలతో విశేషాల లక్ష్మీ హోమం సుదర్శన హోమం జరుగును 10:30 కు శ్రీవారికి విశేష అర్చన పుష్ప అర్చన ద్రవ్యశుద్ధి పుష్ప యాగం ప్రారంభం మధ్యాహ్నం ఒంటి గంటకు నివేదన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్తీక మసోత్సవం, శ్రావణ నక్షత్రం సందర్భంగా ఈ పుష్ప యాగం,తోపాటుగా అంతకుముందు హోమం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సేవ సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పూజ కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి సేవలు తరించాలని కోరారు. అనంతరం అన్నదానం కార్యక్రమం జరుగుతుదని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు రెడ్డి బంగారయ్య సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన బీ ద ఛేంజ్



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్ :నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం గుట్లపల్లి గ్రామంలోని యస్.సి కాలనిలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవి ంచి పూరిళ్ళు పూర్తిగా దగ్ధం అయ్యి ఓ కుటుంబం కట్టుబట్టలతో మిగిలారు.అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలుసుకున్న “బీ దఛేంజ్ స్వచ్ఛంధ సేవా సంస్థ” నిర్వాహకులు హుటాహుటిన ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలిచి ఆపద్భాం ధవులు అయ్యారు. బాధితులు దోరడ్ల చిన్నయ్య దంపతులకు శనివారం బీ ద చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంట సామగ్రి, బట్టలు, కూరగా యలు మరియు నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాప సాని సురేష్,చిన్నకొండ మల్లికార్జునరెడ్డి, సన్నపనేని వెంకట్రావు చౌదరి, చుండూరు హేమంత్, తమ్మినేని బ్రహ్మారెడ్డి, దొరడ్ల రవి, మరియు గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.

## గోద్రెజ్ ఆగ్రోవిట్ కంపెనీ మందులు పిచికారి



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్:గోద్రెజ్ ఆగ్రోవిట్ కంపెనీ వారు పేరుపేరుపాడు గ్రామం లో గ్రేషియా మరియు హనాబీ మందులు పిచికారి చేయడం జరిగింది. 6 రోజుల తర్వత మిరప పైరు పరివేక్షించడం జరిగింది. మిరప పంటలో ఆశించేటువంటి తామర పురుగు , నల్లి కాయతోలుచు పురుగు,పచ్చ పురుగు అన్ని రకలా పురుగు జాతులను సమర్ధవంతగా నివారణంచటం జరిగింది, రైతులు అందరు గ్రేషియా మరియు హనాబీ మందులు వాడుకోవటం వల్ల అన్నీ రకాల చీడ, పీడల నుండి మిరప పంటను రక్షించుకోవచ్చును. క్షేత్రప్రదర్శన కి గోద్రేజ్ అగ్రోవిట్ కంపెనీ అధికారులు ఏ వంశీ కృష్ణ , టి జయరాజు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: మండల పరిదిలోని రెంటపాళ్ళ గ్రామానికి చెందిన కట్టెకోట శ్రీనివాసరావు మనవరాలు చిరంజీవి ఖ్యాతి అక్షర పుట్టిన రోజు సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని మొల్లమాంబ వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి టౌన్ ప్రోగ్రామింగ్ కమిటీ చైర్మన్ లయన్ తవిటి భావనా రాయణ మాట్లాడుతూ... కట్టెకోట శ్రీనివాస రావు గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తన మనవరాలు పుట్టినరోజు సందర్భం గా పట్టణంలోని వివిధ వృద్ధాశ్రమాలలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారని, తమ కుటుంబంలోని పిల్లలకు ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా మంచి సంప్రదాయాలను చిన్నతనం నుండే అలవాటు చేయడం అభినందనీయమన్నారు. లయన్ తవిటి భావనారాయణ, ఆశ్ర మ నిర్వాహకులు కొండలు, ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు అందరూ పుట్టినరోజు జరుపు కుంటున్న ఖ్యాతి అక్షరకు శుభాకాంక్షలు అందించారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయ స్థాయి పేటెంట్




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయి పేటెంట్ మంజూరయ్యిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ జీ.శ్రీనివాసరావు, జేఎన్‌టీయూ కాకినాడలోని ఈఈఈ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ ఎస్.శివనాగ రాజులు సంయుక్తంగా ప్రతిపాదించిన "హైబ్రిడ్ ఆటో రిక్షా" అనే అంశానికి ప్రముఖ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా అథారిటీ పేటెంట్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిందన్నారు. వీరు ప్రతిపాదించిన ఈ పేటెంట్‌కు 20 సంవత్సరాల పాటు హక్కులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పేటెంట్ వలన హైబ్రిడ్ ఆటో రిక్షాల సహాయంతో దేశంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో శబ్ధ, కాలుష్య రహిత రవాణా వ్యవస్థను అందించవచ్చునన్నారు. ఆటో రిక్షాల నిర్మాణంలో గణనీయమైన మార్పులు అవసరం లేకుండా ఎలక్ట్రిక్ హైబ్రిడ్ ఆటో రిక్షాను అభివృద్ధి చేయవచ్చునన్నారు. అదే సమయంలో సోలార్ బ్యాటరీ చార్జ్ సిస్టమ్ సహాయంతో విద్యుత్ శక్తిని కూడా ఆదాచేయవచ్చుని తెలియజేశారు. దీని సహాయంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉపాధిని అందించవచ్చునని వెల్లడించారు. జాతీయ స్థాయి పేటెంట్ పొందిన రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ జీ.శ్రీనివాసరావును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ప్రత్యేకంగా అభినందించారు.

## రాష్ట్రంలో అరాచక, విద్వేష పూరిత పాలన సాగుతోంది

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎపీలో నేడు అరాచక, విద్వేషపూరిత పాలనను నేడు మనమంతా చూస్తున్నాం అంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరు పై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయవాడ ఎకన్వెన్ లో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా మండల, పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల సభ్యుల సమావేశంలో పురందేశ్వరి ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమెతన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో ఎస్సీలకు మాట్లాడే హక్కులేకుండా చేస్తున్నారన్నారు. ఎవరైనా ప్రభుత్వం పై గళం విప్పితే కేసులు పెడుతున్న తీరును మనం చూస్తున్నామన్నారు.అనేక ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఇసుక ను దోచుకుంటూ.. కోట్లు కూడేసుకుంటున్నారు. అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ.. వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో ఎస్సీ యువకుడు పురుగుమందు తాగిన ఘటనను పురందేశ్వరి ప్రస్థావిస్తూ రాష్ట్ర హెూంమంత్రి నియోజకవర్గంలోనే ఒక ఎస్సీ యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడు ఈ సంఘటనకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని బిజెపి ప్రశ్నిస్తోందన్నారు. వైసీపి పార్టీ సామాజిక బస్సు యాత్ర చేసింది అయితే దొమ్మేరులో ఎస్సీవర్గానికి చెందిన యువకుడు పురుగుమందు తాగిన ఘటనకు మీ యాత్ర ఏం సంకేతం ఇస్తోందని ప్రశ్నించారు. అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయాలని నిర్ణయించాం. రాయలసీమలో జిల్లాలలో పర్యటన పూర్తయ్యిందన్నారు. కోస్తాలో మూడు జిల్లాల పర్యటన పూర్తి చేశాం ప్రతి రాజకీయ పార్టీ పునాది పటిష్టంగా ఉంటే.. అనుకూల, ప్రతికూల పరిస్థితి ఉండదని బీజేపీ అగ్రనాయకత్వం బలంగా విశ్వసిస్తుంది. అందుకే ఎపీలో బీజేపీ పునాది పటిష్టపరిచేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. అమరావతి ఎపీ రాజధాని అనే మాటకు బీజేపీ కట్టుబడి ఉంది .రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు క్యాపిటల్ గెయిన్ ఇస్తూ అరుణ్ జైట్లీ ఆనాడు ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపి అమరావతికి కట్టుబడి ఉందని కార్యకర్తల హర్షద్వానాల మద్య ప్రకటించారు.మంచి రాజధాని వస్తుందనే రైతులుకు కేంద్రం అనేక వెసులుబాటు కల్పించారు. విజయవాడ నగరానికి భూగర్భ డ్రైనేజీ, రోడ్లు కోసం 500కోట్లు కేంద్రం ఇచ్చింది. స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ (స్పా) ను విజయవాడలో కేంద్రం ఏర్పాటు చేసింది. అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా రాజధాని ప్రాంతంలో వనరులకు కేంద్రం నిధులు ఇచ్చింది. గొల్లపూడి నుంచి మంగళగిరి వరకు రోడ్ కోసం 1200కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది. హస్తకళలు కనుమరుగు కాకుండా కొండపల్లి బొమ్మలకు ఒన్ ప్రొడక్టు, ఒన్ డిస్టిక్టు పేరుతో గుర్తింపు ఇచ్చింది.500 పడకల ఇ,యస్.ఐ ఆసుపత్రి కి కేంద్రం నిధులు ఇచ్చింది. రీజనల్ పాస్ పోర్టు కార్యాలయం ఏర్పాటు విజయవాడలోనే చేశారు.కేంద్రం అందించిన సహకారం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. బూత్ అధ్యక్షుల సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరిశ్రీరాం అధ్యక్షత వహించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి , మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెవైం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, సుబ్బయ్య, క్రుష్ణ భగవాన్, బబ్బూరి శ్రీరామ్, బొడ్డు నాగలక్ష్మి, భొగవల్లి శ్రీధర్ ,గాయత్రి, సుమతి, మాదల రమేష్ , నరసరాజు, చైతన్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీలపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు పరిష్కరించటానికి అన్ని విధాల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని, అధైర్యపడవద్దన్నారు. గిరిజనులపై దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలు జరిగేలా రాష్ట్ర ఎస్టీ కమిషన్ ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటుం దన్నారు. కేతవత్ రోజ బాయి పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన సంఘటన సామాజిక మాధ్యామాల ద్వారా వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి బాధితురాలి ఇంటికే వచ్చి దాడి చేసిన వారిపై ఫిర్యాదు తీసుకొని ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టుకు చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. అదే విధంగా బాధిత కుటుంబాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్ధిక సహాయం ప్రకటించిందని, మొదటి విడత రూ.50,000 నగదుకు సంబంధించి ప్రొసిడింగ్స్ జిల్లా యంత్రాంగం అందించిందన్నారు. బాధితురాలు కేతవత్ రోజ బాయి పై జరిగిన దాడి సంఘటనపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ, పోలీసు అధికారులు, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే స్పందించి బాధితురాలికి అండగా ఉండటంతో పాటు, దాడికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకోవటంతో పాటు, ప్రభుత్వం తరపున అందించాల్సిన సహాయం మంజూరుకు చర్యలు తీసుకున్నారన్నారు. గిరిజను లను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు, గిరిజనులు సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తూ పిల్లలను చక్కగా చదివించుకొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. స్థానిక గిరిజన మహిళలు తాము తెలంగాణ రాష్ట్రం నుంచి వలస వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నామని, మా ఆధార్ కార్డులలో చిరునామాలు అక్కడ ఉన్నాయని, దీంతో సంక్షేమ పథకాలు అమలు జరగటం లేదని ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కు తెలిపారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఇక్కడ నివాసం ఉంటున్నవారి ఆధార్ కార్డులు చిరునామాలు మార్పించి వారికి సంక్షేమ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తూర్పు మండల తహశీల్దారును ఆదేశించారు.బాధిత మహిళ కేతవత్ రోజా బాయి కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారంలో తొలి విడతగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మంజూరు చేసిన రూ. 50,000 నగదు ప్రొసిండింగ్స్ పత్రాలను , నెల రోజులకు సరిపడ నిత్యావసర సరుకులను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కేతవత్ రోజా కు అందించారు.ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మీడియాతో మాట్లాడుతూ మూడు నెలలు క్రితం గుంటూరు నగరంలో కేతవత్ రోజా పై దాడి జరిగిన సంఘటన గత నాలుగురోజుల క్రితం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది, దీనిపై ప్రభుత్వం స్పందించటంతో పాటు పోలీసులు సుమోటోగా ఫిర్యాదు స్వీకరించి కేతవత్ రోజా బాయి ఇంటికి పోలీసులే స్వయంగా వెళ్లి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ ఘటనలో కులం పేరుతో దూషించి, దుర్భాషలాడి అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ యాక్ట్ ను అప్లికబుల్ చేసి కేసును నమోదు చేయటం జరిగిందన్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే ఎస్టీ కమిషన్ తరుపున ఎస్టీ కమిషన్ సభ్యునిగా బాధిత మహిళ నుంచి సంఘటన వివరాలు తెలుసుకొని పరామర్శించి, ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి తరుపున ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, గిరిజన సంఘాల నాయకులు, పోలీస్, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో భరోసా కల్పించటం జరిగిందన్నారు. కేతవత్ రోజా పై జరిగిన దాడి సంఘటపై కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకోవటం జరిగిందని, వారికి చట్టప్రకారం కఠిన చర్యలు అమలుకు పోలీసుశాఖ అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటుందన్నారు. బాధిత మహిళ కుటుంబానికి ప్రభుత్వం తరుపున రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిందని, మొదటి విడతగా 25శాతం రూ. 50,000 నగదు ప్రొసిడింగ్స్ ను బాధిత మహిళకు అందించటం జరిగిందన్నారు. మిగతా మొత్తం రూ.1,50,000 కేసు విచారణకు సంబంధించి వివిద ధశలలో బాధితురాలికి అందించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఓటు బ్యాంకుగా చూసిన గిరిజనులను తన కుటుంబ సభ్యులుగా భావించి వారికి అన్ని విధాలుగా పూర్తిగా అండగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఎస్టీలకు ఏ సమస్య వచ్చిన కమిషన్ పూర్తిగా అండగా ఉండేలా పూర్తి సహాయ సహకారాలను ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. శ్రీకాకుళం నుంచి అనంత పురం వరకు ప్రతి గిరిజనులకు చిన్న సమస్య వచ్చినా ఎస్టీ కమిషన్ వెంటనే స్పందించి వారికి అండగా ఉంటుం దన్నారు. దానిలో భాగంగానే కేతవత్ రోజా బాయి కి ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఏ చిన్న సమస్య వచ్చిన ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా ఆదుకోవటం జరుగుతుందన్నారు. గిరిజ నులు గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టుంది, అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, విద్యా, వైద్యం, ఉద్యోగాలలో పాటు, సామాజిక న్యాయంలోను పెద్ద పేట వేస్తుందన్నారు. దానిని సమాజంలోని గిరిజనులందరు అందిపుచ్చు కొని అభివృద్ది వైపు ముందుకు సాగాలన్నారు. వర్కర్స్ కాలనీలో తెలంగాణ ప్రాంతం నుంచి వలస వచ్చిన 100 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నారని, వారికి సంబంధించిన ఆధార్ కార్డులు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారని, వారికి ఇక్కడ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించాలని ఎస్టీ కమిషన్ ను కోరటం జరిగిందన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్నవారి ఆధార్ కార్డుల చిరునామాలు మార్పించి స్థానిక సచివాలయంలో మ్యాపింగ్ చేసి, రేషన్ కార్డులతో పాటు అర్హత మేరకు సంక్షేమ పథకాలు లబ్ది అందించేలా చర్యలు తీసుకోవాలని తూర్పు మండల తహశీల్దారుకు సూచించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం ప్రభాకర్ రెడ్డి, డీఎస్పీ మహబుబ్ బాషా, తహశీల్దారు నగేష్, నల్లపాడు పోలీస్ స్టేషన్ సీఐ రాంబాబు, స్థానిక కార్పోరేటరు వేముల జ్యోతి పద్మజ, గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు, రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# ఉనికి కోసం.. విలవిల లాడుతోన్న కాంగ్రెస్..

(మొదటి పేజీ తరువాయి)

విడదీయలన్నా కాంగ్రెస్ కే సాద్యం. అనుకున్నది ఎంతటి క్లిష్టతరమైనా సాధించి తీరుతుంది..అలాంటి కాంగ్రెస్ రాష్ట్రంలో దశాబ్ద కాలం తిరుగులేని ఆధిపత్యాన్ని కనబరిచింది.200 ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 19 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉండగా, వాటిలో సుమారు 16 కాంగ్రెస్ గెలుకుంది. ఆతర్వా జరిగన 2009 ఎన్నికల్లో సైతం జిల్లాలో ఆధిపత్యం కనపరిచింది. అధికారం చేపట్టి న కొద్ది కాలంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మీతి చెందటంతో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. 2014లో రాష్ట్ర విభజన జరగటంతో కాంగ్రెస్ పిన దాదాపు చరమాంకానికి చేరుకుంది. అప్పటి వరకు జిల్లాను శాసించిన నేతలు సైతం ఎన్నికల్లో ఓడిపోయారు. కొందరు ఇతర పార్టీలో చేరారు. క్యాడర్ మాత్రం 90 శాతం వైసిపికి ట్రాన్సఫర్ అయింది.

**రాష్ట్ర విభజనతో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్:**

రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్‌లో ఉనికేలేకుండా చేసుకుంది. రాష్ట్రం విడిపోవడంలో అన్నీ పార్టీల ప్రమేయం ఉన్నా శిక్ష మాత్రం కాంగ్రెస్ అనుభవిస్తుందని మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. 2013లో రాష్ట్ర విభజన విభజన అనంతరం 2014 ఎన్నికల్లో ఆంధ్ర ఓటర్లు చావు దెబ్బ కొట్టారు. 175 సీట్లకు పోటీ చేసిన కాంగ్రెస్‌కు 175 నియోజకవర్గాలలో కనీసం డిపాజిట్ కూడా రాలేదంటే అతిశయోక్తి కాదు.అప్పటి పిసిసి ఛాఫ్ రఘువీరారెడ్డి. అయితే ఆ తర్వాత సాకే శైలజానాద్ వచ్చారు. 2014 నుంచి 2019 వరకు జరిగన అనేక కార్యక్రమాలలో పాల్లొన్నారు. అప్పటి ప్రభుత్వం టిడిపిపై కూడా పోరాటం చేశారు. 2019లో 175 నియోజకవర్గాలలో పోటీ చేసినప్పటికీ ఈ ఎన్నికల్లో సైతం డిపాజిట్ కోల్పయింది.అయితే శత్రువుకు శత్రువు మిత్రుడన్న విధంగా కాంగ్రెస్ టిడిపిలు అంతర్గతంగా చెట్టాపట్టాలు వేసుకున్నాయి.2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మందంతి కాంగ్రెస్ కేడర్ కూడా వైసిపిలో చేరిపోయింది. ఈనేపధ్యంలో కాంగ్రెస్‌ను మళ్ళీ ఆంధ్రలో పుర్జీవం చేయించేందుకు అధిష్టానం గిడుగు రుద్రరాజును పిసిసి అధ్యక్షునిగా చేసింది.ఇటీవల జరిగిన అనేక కార్యక్రమాలు హైదరాబాద్, విజయవాడ వేధికగా జరిగిన నేఫధ్యంలో కాంగ్రెస్‌కు జవజీవాలు పోయాలని అందుకు అవసరమైన అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకుని కార్యక్రమాలులో స్పీడు పెంచాలని నిర్ణయించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉన్నా ఆ పార్టీపై అభిమానంతో ఇప్పటికీ అనేక మంది నియోజకవర్గం నేతలు కార్యక్రమాలు చేస్తూనే ఉన్నఆరు.వీరు చేస్తున్న కార్యక్రమాల కారణంగా కాంగ్రెస్ ఇంకా బతికే ఉందన్న భావనను తీసుకువస్తున్నారు. పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గఆలు ఉన్నప్పటికీ ఒక్క గురజాల నియోజకవర్గంలోనే కాంగ్రెస్ ఉందన్న భావనను ఆపార్టీ రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్టుమెంట్ కార్యదర్శి కరాలపాటి జాని ఒక్కరే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యా ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా స్వంత ఖర్చులతో కాంగ్రెస్ కార్యకర్తలను ఆప్రాంతానికి తీసుకువెళుతున్నారు. ఇటీవల రాయలసీమలో జరిగిన రైతు కార్యక్రమాంలో కూడా పాల్గొన్నారు. ఇదిలావుండగా,జిల్లాలో వ్యాప్తంగా కాంగ్రెస్ కేడర్ కొంత ఉన్నప్పటికీ నాయకులు లేక ఏ కార్యక్రమంలో పాల్గొటంలేదన్న భావన వ్యక్తమవుతోంది.

**తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆంధ్రలో జీవం:**

తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆంధ్రలో కొద్దిగా జీవం వస్తుందని కాంగ్రెస్ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌కు బయటకు మద్దతు అని చెప్పక పోయినా టిడిపి తెలంగాణాలో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తుందని బాహటంగానే ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈనేపధ్యంలో కాంగ్రెస్ తెలంగాణాలో గెలిస్తే ఆంధ్రలో కూడా కాంగ్రెస్ టిడిపికి మద్దతు ఇచ్చే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ అశోక్‌కుమార్



పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: పల్నాడుజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పుట్టినరోజు సందర్భంగా పల్నాడు హాస్పిటల్స్‌అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ శనివారం ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో కేక్‌ను కట్‌చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలను డాక్టర్ అశోక్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించడంలో శివశంకర్ ఆయనకు ఆయనే సాటన్నారు. ఆయన నూరేళ్లు ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆభగవంతుడిని కోరుకుంటున్నట్లు అశోక్‌కుమార్ వెల్లడించారు.అనంతరం వారిరువురు కాసేపు ముచ్చటించారు.కలెక్టర్‌తో పాటు ఆయన సతీమణి లక్ష్మీ ఉన్నారు.

## బీజేపి నియోజకవర్గ కో-కన్వీనర్‌గా వడ్లమూడి వెంకయ్య



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ గురజాల నియోజకవర్గ కో కన్వీనర్‌గా వడ్లమూడి వెంకయ్య నియమితులైనట్లు ఆయన తెలిపారు. శనివారం విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్ట నియోజకవర్గస్థాయి పార్టీ క్యాడర్ నియామకాలు జరిపారన్నారు. ఇందులో భాగంగా గురజాల నియోజకవర్గం ఇన్చార్జిగా అంబటి నవకుమార్ ను నియ ఎభమించారని, అలాగే తనను నియోజకవర్గ కో కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. తనకి పదవి రావటానికి కృషిచేసిన నియోజకవర్గ ఇన్చార్జి అంబటి నవకుమార్, రాష్ట్రఅధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.తనకిచ్చిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పార్టీ పటిష్టతకు పాటుపడతానని అన్నారు. అలాగే ఈనెల 20న ఒంగోలులో జరిగే పార్టీ సమావేశానికి గురజాల నియోజకవర్గము నుండి పార్టీ శ్రేణులు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

# గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

### టిడిపి జనసేన ఉమ్మడి ఆందోళన

### కారంపూడి రోడ్ కేసానపల్లిలో ఆందోళన



దాచేపల్లి మేజర్‌న్యూస్: గుంతలమైన రోడ్లను మరమ్మతులు చేయకుండా, అభివృద్ధి జడ లేకుండా వైసిపి ప్రభుత్వం పాలన సాగిస్తా ఉందని, ఆ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని టిడిపి జనసేన నేతలు ప్రజలను కోరారు. "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారిది" అనే కార్యక్రమాన్ని చేపట్టి టిడిపి, జనసేన పార్టీ నేతలు దాచేపల్లి కారంపూడి రోడ్ లోని కేసనపల్లి లో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ర్యాలీ కూడా నిర్వహించారు. అవినీతి అక్రమాలతో పూర్తిగా నిండిపోయిన వైసిపి అభివృద్ధి చేయకుండా సంక్షేమ కార్యక్రమాలు కాపీ కొట్టుకుంటూ బతుకుతోందని దుయ్యబట్టారు. ప్రారంభమైన ధర్నా ర్యాలీ కార్యక్రమాలు మధ్యాహ్నం 12 వరకు కొనసాగాయి. ఇదిలా ఉండగా, టిడిపి జనసేన పార్టీలు కలిసి ఉమ్మడిగా ఆందోళన చేయటం మండలంలోనే తొలిసారి.

ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ క్రమశిక్షణ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు,టిడిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ (బద్రి), పగడాల భాస్కర రావు, చేనేత విభాగ నాయకులు శ్రీనివాస రావు, వేముల నరేష్, సారంపల్లి అగ్రహారం రాజు, జనసేన మండల అధ్య క్షులు దుర్గారావు, జనసేన నాయకులు నాగేశ్వరావు, అంబటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే పనులపై పల్నాడుజిల్లా జాయింట్‌కలెక్టర్ శ్యాంప్రసాద్ సమీక్ష



సత్తెనపల్లిప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడుజిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ శనివారం సత్తెనపల్లి తహశీల్దార్ వారి కార్యాలయంలో..సత్తెనపల్లి మండలం నందు జరగుతున్న రీ-సర్వే గ్రామాలలో రీ-సర్వే ఏ విధముగా చేస్తున్నారు పరిశీలించారు. తరువాత 98- సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నందు "0" డోర్ నంబర్ ల క్లెయిమ్స్, 10 కన్నా ఎక్కువ ఒటర్లు గల డోర్ నంబర్ లు పై, పెండింగ్ క్లెయిమ్స్, ఒటర్ల జాబితా ప్యూరిపికేషన్, అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమములో రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ వి ఎల్ రాజకుమారి, సత్తెనపల్లి తహసీల్దార్ సురేష్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, సత్తెనపల్లి సంబందిత గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్స్ పాల్గొన్నారు.

## గార్మీ పండుగకు హాజరైన జాన్ సైదా



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పసుమర్రు గ్రామంలో ఆదివారం రాత్రి గ్యార్మీ పండుగ జరిగింది. ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగున పడుతున్న మన ఆచార సంప్రదాయాలు పరిరక్షించటం మన బాధ్యత అన్నారు. వైభవంగా గార్మి ఉత్సవమ్ నిర్వహిస్తున్న భక్తులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలది సుబ్బారావు, పోతవరం గ్రామ సర్పంచ్ భాషా, మానుకొండ శేషిరెడ్డి, సుభాని, సలాం, దరియ హుస్సేన్, మొహిద్దీన్, అల్లాబక్షు, మౌలాలి, రఫీ, జిలని, బుజ్జి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో రోడ్లు అధ్వానం.. ప్రయాణం భయానకం నిరసన ర్యాలీ



పిడుగురాళ్ళ ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా గురజాల నియోజవర్గంలో ఈరోజు తెలుగుదేశం మరియు జనసేనపార్టీ శ్రేణులు ఆంధ్రాలో రోడ్లు అధ్వానం.. ప్రయాణం భయానకం నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు &జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గురజాల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు,జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జనసేన సమన్వయ కర్త కటికం అంకారావు ఆదేశానుసారం తెలుగుదేశం-జనసేన సంయుక్త ఆధ్వర్యంలో రోడ్లపై ఆందోళన, నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం పిడుగురాళ్లలో జానపాడు రోడ్‌లో గల ఆక్స్ఫర్డ్ స్కూల్ వద్ద గుంతలలో కూర్చొని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త రోడ్ల ఎటు వేయరు, ఉన్న రోడ్లను పూడ్చలేని ప్రభుత్వం దిగిపోవాలంటూ నినాదాలు చేసిన జనసేన, తెదేపా నాయకులు.ఇరుపార్టీ వారు కలిసి ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందదాయకమని జనసేన తెలుగుదేశం నాయకులు ఆనందంవ్యక్తం చేశారు. గుంతలరోడ్లపై పరిస్థితులను వారు వివరించారు.

## "బాబు షూ్యరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం - వేమవరం గ్రామం

### టిడిపి టిడిపి అధికారంలో రావడం చారిత్రాత్మక అవసరం

### భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఎరపతినేని

### ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే-కార్యక్రమానికి వినూత్న స్పందన



మాచవరం మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం వేమవరం గ్రామంలో రెండు రోజులు పార్టీ కార్యక్రమాలు జరిగింది. ఈ సందర్భంగా వేమవరంలో పల్లెనిద్ర కూడా చేశారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో పత్రాలు అందజేశారు. అందజేశారు. మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత, బలోపేతంతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశంపార్టీ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలిఏజెండా "భవిష్యత్తు గ్యారెంటీ" మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియపరచడా నికి, ప్రజలను చైతన్యవంతం చేసి, 2024లో టిడిపి అధికారంలోకి వచ్చాక "భవిష్యత్తుకు గ్యారెంటీ"లోని వాగ్దానాలను ఎటువంటి వివక్ష లేకుండా, నిబంధనలు విధించకుండా అమలు చేయడంతో పాటు మన రాష్ట్ర అభివృద్ధికి పాటుపడడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారన్నారు. ప్రతి ఒక్కరూ "భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబుగ్యారెంటీ" కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలంటే నమోదు చేయించుకోవాలన్నారు. 2024లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, నారాచంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చెయ్యాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ప్రజలను కోరారు. రానున్న 5 సంవత్సరాలలో టిడిపి ప్రకటించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ"లోని సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి ఎంత ఆదాయం అందబోతుందో ప్రతి ఒక్కరికి వివరించారు."భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ" కార్యక్రమంలో నమోదు చేయించి, గ్యారెంటీకార్డును ఆయా కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమవరం గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ కార్యకర్తలు, నాయకులు, మాచవరం మండలం లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, టౌన్, వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు పాల్గొనడం జరిగింది.



## రాష్ట్ర స్కూల్ గేమ్స్ నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్ బాల్ జట్టు సిద్ధం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏఎంజీ క్రీడా ప్రాంగణంలో గత ఐదు రోజుల నుండి జరుగుతున్న ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్ బాల్ కోచింగ్ క్యాంపు అండర్ 14 బాలికలు అండర్ 19 బాల బాలికలకు శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంజి డైరెక్టర్ అరుణ్‌కుమార్ మహంతి పాల్గొన్నారు. ఆదివారం విజయవాడ స్టెల్లా కాలేజీలో జరిగే పోటీలో పాల్గొనున్న నేపథ్యంలో బాగా ఆడి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏఎంజి సిఇఓ మాసీలమణి ప్రధానోపాధ్యాయులు కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రాజేష్, జిల్లా టీం కోచ్ వెంకటేశ్వరరావు, జట్టు మేనేజర్ నాగమణి, కోచ్ కోటేశ్వరరావు, ఇంటెల్ స్కూల్ పేరేచర్ల మేనేజర్ శ్యాం కుమార్ తదితరులున్నారు.

# అద్భుత కథనాల "నేస్తం"

# కుర్రా చెంచయ్య "నైజం"



- ఫొటోగ్రఫీతో సజీవ చిత్రాలకు రూపకల్పము
- జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం
- సన్మానాలు, అవార్డులే ఆయనకు ఆభరణం
- సమాజ సేవలోనూ అందవేసిన చేయి

**ఆయన కలం పడితే ఆణి ముత్యాలు లాంటి అక్షరాలు జాలువారుతాయి.. అద్భుత కథనాలు సృష్టించడంలో మేటి.. మానవీయ కోణంలో హాస్యజనాత్మక కథనాలు ఎన్నో రాసి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాడు.. కెమెరా చేత పట్టుకుంటే సజీవం ఉట్టిపడే కళాత్మక చిత్రాలు రూపు దిద్దుకుంటాయి. ఆయన తీసిన చిత్రాలు ఎన్నిసార్లు చూసినా చూడాలనిపిస్తుంది. ఆయన రాసిన ప్రత్యేక కథనాల అక్షర మాలికలు చూడముచ్చటగా ఉంటాయి.రాజకీయ పార్టీలకు అతీతంగా, నాయకులు అధికారులు, ఎంతో ఆప్యాయతగా పేరు పెట్టి పిలుస్తారు.. ఆయన కూడా ప్రతి ఒక్కరిని మర్యాద, గౌరవం, విలువలతో ఆప్యాయతగా, పలకరిస్తా రు. ఎన్నో అవార్డులు, ఎన్నో రివార్డులు, ఎన్నెన్నో సన్మానాలు, ప్రశంసా పత్రాలు, అందుకు జర్నలిజం వృత్తిలో నాలుగు దశాబ్దాల పాటు పత్రికారంగ శిగలో ఆణిముత్యంలో ఆణిముత్యంలా, దేదీప్యమానంగా వెలుగుందిన ఘనాపాటి మన కుర్ర చెంచయ్య.. ఆయన ఆకస్మిక మృతి జర్నలిజవానికి తీరని లోటు.. ఒక మంచి వ్యక్తిని కోల్పోయాం అని బాధ ఆయన సన్నిహితులు, మిత్రులు తోటి జర్నలిస్టులను కలచి వేస్తోంది... పత్రికా రంగానికి, ఎనలేని సేవలు అందించిన కుర్రా చెంచయ్యను భరించుకుందాం.. ఆయన మనతో గడిపిన తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుందాం..**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పల్నాడు జిల్లా అమరావతి మండలం నరుకుల్లపాడు గ్రామంలో 1.07.1962 సంవత్సరం కుర్రా చెంచయ్య (సీనియర్ జర్నలిస్ట్) సీతారావమ్మ, వీరయ్య దంపతులకు జన్మించారు. ఆయనకు భార్య శివకుమారి, దుర్గారావు, శ్రీనివాసరావు ఇద్దరు కుమారులు ఉన్నారు. చెంచయ్య తొలినుంచి జర్నలిజం పట్ల మక్కువ చూపేవారు. అందులో భాగంగా 1992 సంవత్సరం తొలిసారిగా ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా వృత్తిని ప్రారంభించి వివిధ పత్రికల్లో పని చేశారు.విశాలాంధ్ర, ఆంధ్ర భూమి, ఆంధ్ర ప్రభ, ప్రజాశక్తి, ఉదయం పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేసి మంచి గుర్తింపు పొందారు, సమాజం పట్ల అవగాహన పెంచుకొని తొలినుంచి మానవీయ కోణంలో, ఇన్వెస్టిగేషన్, వివిధ రకాల గ్రామీణ సమస్యలపై స్పందించి మంచి మంచి ఆర్టికల్స్ రాసి అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకుల మన్ననలు ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ అతను తీసిన ఫోటోలు నేటికీ సజీవ చిత్రాలుగా స్థానిక ప్రజల మనసులో చెరగని ముద్ర వేశాయి. ఇదిలా ఉండగా1996 - 1998 సంవత్సరాల్లో వార్త దినపత్రిక ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రెస్ ఫోటో గ్రాఫర్ గా పనిచేసే మన్ననలు పొందారు. చెంచయ్య పరితనాన్ని గుర్తించి సదరు యాజమాన్యం అమ్మ పత్రికలో రిపోర్టర్ గా నియమించింది. దీంతో1998 నుండి 2020 వరకు పెదకూరపాడు, అమరావతి, గుంటూరులో వివిధ హోదాల్లో రిపోర్టర్ గా పనిచేసి ఎన్నో ఆర్టికల్స్ రాశారు. ఇదిలా ఉండగా 2020 - 2023 సంవత్సరాల్లో ఏసివి న్యూస్ ఛానల్ డిస్ట్రిక్ట్ లెవెల్‌లో రన్ చేస్తూ వెటరన్ జర్నలిస్ట్ గా ప్రస్తుతంకొనసాగుతున్నారు. 2000 సంత్సరములో స్టేట్ లెవెల్ ఫోటో ఎక్సబిషన్ ఏర్పాటు చేశారు. 1997లో వార్తలో ప్రెస్ ఫోటోగ్రాఫర్‌గా పని చేస్తూ అప్పటి హోం మంత్రి కోడెల శివప్రసాదరావు చేతుల మీదుగా ఉత్తమ స్టేట్ ప్రెస్ ఫొటో గ్రాఫర్ అవార్డను అందుకున్నారు. 1998లో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టేట్ డైనమిక్ రిపోర్టర్ అవార్డును అప్పటి విద్యాశాఖ మంత్రి దేవినేని వెంకట రమణ నుండి తీసుకున్నారు. దీంతో చెంచయ్య జిల్లా వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారు. 1997లో ఆంధ్ర ప్రదేశ్ ఫొటో అకాడమీ నుండి ఉత్తమ ఫొటో గ్రాఫర్ అవార్డును కూడా తీసుకున్నారు. 1994లో పెదకూరపాడు నియోజకవర్గ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి విలేకరులు సమస్యల మీద. పోరాటం చేశారు. పలువురు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన ఘనత చెంచయ్యకే దక్కుతుంది. జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్‌జనరల్ సెక్రటరీగా 1997 - 1998 సంవత్సరంలో పనిచేసి రాష్ట్ర వ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేశారు. ఇంతే కాకుండా 1998 - 1999 సంవత్సరంలో జర్నలిస్ట్ సంఘ్ అసోసియేషన్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పనిచేశారు. ఈ అసోసియేషన్‌ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్స్ వెల్ఫేర్ కోసం కృషి చేసారు దీంతోపాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక రకాలు సహాయ సహకారాలు చేసి కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. అమరావతి అమర లింగేస్వర్ స్వామి దేవస్థానం లో పనిచేసే అర్చకులకు అండగా ఉంటూ సేవలందించారు.



**ఆ పన్నులకు అభయహస్తం:**

చెంచయ్య ఎన్నో సామాజిక కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. జర్నలిజంపై మక్కువతో వివిధ హోదాల్లో పనిచేసిన చెంచయ్య సంపాదించింది శూన్యం. జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసి ఎన్నింటికో పరిష్కార మార్గం చూపారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, దివంగత నేత కోడెల శివప్రసాద్ తో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్, అప్పట్లో ఉన్న గుంటూరు జిల్లా అధికారులతో సన్నిహితంగా ఉంటూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించేలా చేసేవారని స్థానికులు చెబుతారు. అమరావతి మండలం నరుకుల్లపాడు గ్రామంలో ఉండి పెద్దకూరపాడు నియోజకవర్గంలో పలు సమస్యలను గుర్తించి పత్రికా కథల ద్వారా అధికారుల దృష్టికి తెచ్చి వాటిని పరిశీలించేందుకు కృషి చేశారు










## తుళ్లూరు శాఖా గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ




తుళ్లూరు మేజర్ న్యూస్ : 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తుళ్లూరు గ్రామ వీధులలోతుళ్లూరు శాఖా గ్రంథాలయ అధికారి టీ. గిరిధర్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడమైనది. శనివారం నాడు నిర్వహించిన ఈ ర్యాలీలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మురళీకృష్ణ మార్గదర్శి స్కూల్ ఉపాధ్యాయురాలు సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థిని విద్యార్థుల తో నృత్య పోటీలను కె .వి. ఆర్ జూనియర్ కాలేజీలో డాన్స్ టీచర్ సుధారాణి పర్యవేక్షణలో నిర్వహించడమైనది. ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు, మార్గదర్శి స్కూల్ విద్యార్థులు, మేరీమాత ఇంగ్లీష్ మీడియం (స్టేట్ ) స్కూల్ మరియు మేరీ మాత (సీబీఎస్ఈ) స్కూల్ విద్యార్థులు 90 మంది పాల్గొన్నారు.

## తాడికొండలో ఉచిత వైద్య శిబిరం




తాడికొండ మేజర్ న్యూస్ : తాడికొండ గ్రామంలో బండ్ల కోటేశ్వరరావు మిత్రమండలి సారథ్యంలో కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది ఈ వైద్య శిబిరం లో 92 మందిని పరీక్షించగా వారిలో కొంతమందిని గుండె సమస్యలు కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు vm థియేటర్ వద్ద ఉచిత బస్సు సౌకర్యంతో వారిని కాటూరి వారి హాస్పిటల్ తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయవలసి వస్తే ఆరోగ్యశ్రీ కార్డు మీద ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుంది అలానే కొంతమందికి షుగర్ ఎముకలు సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేసి ఉచితంగానే మందులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వర రావు, త్రిపురనేని మల్లేశ్వరరావు ,దనేకుల హరిబాబు, నూతక్కి శంకరి, రెడ్డి వెంకట్రావు,ఈదర రవి ,కాసింశెట్టి పున్నారావు, తాయి శంకరు, అక్కర్ ,మక్బూల్, మాబు, నూతక్కి నాగరాజు ,మిక్కిలి ఎర్రఅబ్బాయి, మొగిలి గోపి ,దమ్మాటి తిరుపతయ్య, కందుల రామారావు, జొన్నలగడ్డ చిన్న, నీరుకొండ పెద్దబ్బాయి, మొవ్వ రవి అలానే కాటూరి వైద్యశాల డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు నుండి శైవక్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు

### ఆర్టీసీ డిఎం అజిత కుమారి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రములైన యాగంటి, మహానంది, శ్రీశైలంలకు పొన్నూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపు తున్నట్లు పొన్నూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అజిత కుమారి శనివారం విలేకరులకు తెలిపారు. "పంచారామలు"కార్తీక పౌర్ణమినాడు "గిరి ప్రదక్షిణ" కు కూడా ఆర్టీసీ బస్సులను బస్సులను తిప్పుట జరుగు తుందని తెలిపారు. అదీ కాక "ప్రత్యేక ప్యాకేజీ" క్రింద ప్రత్యేక ఆర్టీసీ బస్సులను కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కావలసిన యాత్రికులు, భక్తులు ట్రాఫిక్ ఇంచార్జిని, కాని డిపో మేనేజర్ ని కాని సంప్రదించి బస్సులను సకాలంలో బుకింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈ మాసము నుండి వట్టిచెరుకూరు,తెనాలి, నిజాంపట్నం బస్సులలో తిరుగు ప్రయాణికుల కొరకు ప్రత్యేకంగా "గిఫ్ట్ స్కీము" ను ప్రవేశపెట్టుట జరిగిందని తెలిపారు. కావున ప్రయాణికులు ఈ సదావకాశంను సద్వినియోగ పరచుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలని ఆర్టీసీ డిఎం రజిత కుమారి పేర్కొన్నారు. పూర్తి వివరాలను స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ (0863-244441) సెల్ నెంబర్కు కాల్ చేసి తెలుసుకోవాలని ఆమె కోరారు.

## వైసిపి పాలనలో రహదారుల అద్వాన్నం : టిడిపి అధ్యక్షులు తెనాలి



తుళ్లూరు మేజర్ న్యూస్ గడిచిన నాలుగున్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రంలోని రహదారులు అద్వానంగా తయారయ్యాయని తాడికొండ మాజీ శాసనసభ్యులు గుంటూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు శనివారం రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలం పెద్దపరిమి గ్రామం లోని నెక్కల్లు వెళ్లే రహదారిలో రహదారుల అద్వా న పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సస్యశ్యామలంగా ఉండాల్సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా న్ని గడిచిన నాలుగున్నర ఏళ్లుగా వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని శ్రావణ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు నానాటికి రాష్ట్ర అప్పుల ఊబిలో కురుకుపోయిందని ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని అద్వాన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నెక్కల్లు అనంతవరం వడ్డమాను వెళ్లే రహదారిలో అద్వాన్న స్థితిని గురించి నాయకులు పెద్ద ఎత్తున ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు జనసేన పార్టీ అధ్యక్షుడు ఎర్రగోపు నాగరాజు తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పొట్టి రామచంద్రరావు రైతు విభాగం ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు పోతురాజు శ్రీనివాసరావు ఎరమనేని నాగమల్లేశ్వరి మైనేని గిరిజ తాడికొండ నియోజకవర్గంలోని టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నసంతర్పణ కార్యక్రమం ఎంతో సంతృప్తినిస్తుంది : మాజీ మంత్రి డొక్కా



తుళ్లూరు మేజర్ న్యూస్. ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న దాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతృప్తినిస్తుందని మాజీ మంత్రి వైసిపి పార్టీ గుంటూరు పార్లమెంటరీ అధ్యక్షుడు డొక్కా మాణిక్ వరప్రసాద్ పేర్కొన్నారు శనివారం రాజధాని అమరావతి లోని వెంకటపాలెంలో కొలువైయున్న వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో ముచ్చటించారు ఈ సందర్భంగా డొక్కా మాణిక్ వరప్రసాద్ మాట్లాడుతూ దేవుని సన్నిధిలో ఉన్నంతసేపు ప్రశాంతంగా ఉంటుందని ప్రతి ఒక్కరికి దేవదేవుడైన వెంకటేశ్వర స్వామిని కరుణా కటాక్షాలు పొందాలని కోరుకున్నట్లు తెలిపారు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందరికీ సముచిత స్థానం న్యాయం కల్పిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ సీనియర్ నేతలు భోగినేని అప్పారావు మాదల మహేంద్ర నాయుడు నాగేశ్వరరావు గాదె నాగేశ్వరరావు గంజి మాల కోటేశ్వరరావు రమేష్ తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఈ గుంతల్లోనే పాతిపెడతారు : మొహమ్మద్ నసీర్



గుంటూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర టిడిపి, జనసేన పార్టీల ఆదేశానుసారం గుంటూరు తూర్పు నియోజకవర్గం నందివెలుగు రోడ్డు బస్టాండ్ వద్ద టీడీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ జనసేన తూర్పు నియోజకవర్గం కమిటీ సమన్వయ ఇంచార్జి నేరెళ్ల సురేష్ గారి ఆధ్వర్యంలో నందివెలుగు రోడ్డు బస్టాండ్ వెనుక రైతు మార్కెట్ వద్ద అద్వానంగా ఉన్న రోడ్లలో రోడ్డుపై బెటాయించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఏ ఒక్క రోడ్డును కూడా మరమ్మత్తు చేయకుండా పూర్తిగా ఆర్ అండ్ బి రోడ్లన్నీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయని ప్రజల దగ్గర ముక్కు పిండి వసులు చేస్తున్నటువంటి పనులు అన్ని కూడా ఈరోజు అధికారులు అలాగే ప్రజాప్రతినిధుల జేబులో మారుతున్నటువంటి పరిస్థితులు ఉన్నాయని ఈ నందివెలుగు రోడ్డు దాదాపు నాలుగున్నర సంవత్సరాల నుంచి అనేక పర్యాయాలు తెలుగు దేశం పార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన పట్టించుకోని పరిస్థితిలో గుంటూరు నగర పాలక సంస్థ కొనసాగుతోంది ఒక పక్కన నందివెలుగు బ్రిడ్జ్ గత ప్రభుత్వంలో 70% పూర్తి చేసినటువంటి బ్రీడ్జు ఈరోజు నాలుగున్నర సంవత్సరాలలో ఎక్కడ కూడా ఒక్క తట్ట మట్టి వేయలేదని వేయలేదని ఎక్కడ కూడా అభివృద్ధికి ఒక ఆచూకీ లేదని నందివెలుగు రోడ్ పొన్నూరు రోడ్డు అలాగే మంగళగిరి రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జనసేన టిడిపి పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ రోజు ప్రభుత్వానికి అధికారులు బుద్ధి వచ్చేలా నిరసన చెపట్టడం జరిగిందని రాబోయే ఎన్నికల లో మొద్దు నిద్ర పోతున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఇదే గుంటల్లో పుడ్చడానికి సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మళ్ళీ రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్లు నిర్మాణాలు చెపడతామని తెలియచేసారు. జనసేన నాయకులు నేరెళ్ల సురేష్ గారు మాట్లాడుతూ గుంటూరు తూర్పులో ఏ ఒక్క రోడ్ బాలేవని స్థానిక ఎమ్మెల్యే వ్యాపారాల మీద పెట్టిన శ్రద్ధ అభివృద్ధి మీద పెట్టలేదని జనసేన టీడీపీ ఆధ్వర్యంలో ఈ వైసీపీ ప్రభుత్వం కి బుద్ధి వచ్చేలా నీరసనలు చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వడ్రానం మార్కండేయ బాబు, కంద రజిని, బిట్రగుంట మల్లికా, ఆళ్లహరి గారు, చింతా రేణుక రాజు, కొండూరు కిషోర్ కుమార్, సోమి ఉదయ్ కుమార్ గారు,నగర ప్రధాన కార్యదర్సులు కటకం శెట్టి విజయలక్ష్మి, సూరిశెట్టి ఉపేంద్ర, నగర కార్యదర్శులు సుధా నాగరాజు, తోటకార్తీక్, జనగాం మల్లేశ్వరి, బొమ్మ కంటి కవిత, కలగంటి త్రిపుర కుమార్, మిద్దె నాగరాజు, నగర సంయుక్త కార్యదర్శులు గడదాసు అరుణ, సేలం మోహన్, బందెల నవీన్ బాబు, పులిగడ్డ గోపి, మహంకాళి శ్రీనివాసరావు, డివిజన్లో అధ శాంతి కుమార్. టీడీపీ నాయకులు యల్లవుల అశోక్, కొత్తూరు వెంకట్, శ్రీను నాయక్, వేముల కొండ శ్రీనివాస్ రావు, పఠాన్ జమీర్, అన్వర్, పద్మావతి, రెహమున్నిసా, జెస్వంత్, ఉస్మాన్, గోళ్ళ ప్రభాకర్, మహంకాళి నరసింహ రావు, కిరణ్, రాజా, సలీమ్, కొండలు,తదితరులు, పాల్గొన్నారు.

## పెదపలకలూరులో బాలల హక్కుల వారోత్సవాలు

గుంటూరు మేజర్ న్యూస్: దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పెద్ద పలకలూరు హైస్కూల్లో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా మ్యూజికల్ చైర్స్ మరియు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ , పౌష్టికాహారం గురించి మరియు బాల్య వివాహాలు నిర్వహించడం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే బాలల హక్కుల గురించి ప్రతి ఒక్కరూ బడి బయట ఉండకుండా బడి లోపల ఉండి చదువుకోవాలి అనే నినాదంతో విద్య ప్రాథమిక హక్కు ల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీస్ కమల బేగం గారు అలాగే అంగన్వాడీ టీచర్ రేణుక గారు తర్వాత స్కూల్ హెచ్ ఎం మరియు స్టాఫ్ పాల్గొనడం జరిగింది.



## పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపు



ఈపూరు, మేజర్‌న్యూస్: జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా శనివారం ముప్పాళ్ల గ్రంథాలయ శాఖనందు విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి గీతాలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా ముప్పాళ్ల ధనలక్ష్మి జూనియో కాలేజి ప్రిన్సిపాల్ గడిపూడి నరసింహా రావు హాజరై విద్యార్థిని విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పుస్తక పఠనం వలన విజ్ఞానాన్ని పెంపొందిచుకోవాలని సూచించినా రు. ఈ కార్యక్రమము లో గ్రంథాలయ అధికారి ఎస్ నాగలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది" కార్యక్రమం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో "గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి" దారేది కార్యక్రమం శనివారం పట్టణంలో నిర్వహించారు. దీనిలో భాగంగా సత్తెనపల్లి పట్టణం లోని రైల్వే స్టేషన్ రహదారిలో గుంతల మైన రోడ్డు దగ్గర జరిగిన "సెల్ఫీ" కార్యక్రమంలో మాజీ మంత్రివ ర్యులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ-వైస్ చైర్మన్ ఆతు కూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి పూజల చిన్న వెంకట కోటయ్య, నాయకులు డాక్టర్ పవన్ కుమార్, అంకాళ్ల ప్రభుదాసు, రాద్ల శ్రీను, జానీ బాబు, తోట అంబిక, నాదెండ్ల నాగేశ్వరరావు, కోమట నేని శ్రీనివాసరావు, దివ్వెల శ్రీనివాసరావు, నియోజ కవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడండి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా నిర్లక్ష్యాన్ని వీడకపోవడం శోచనీయమని టెన్ పాయింట్ ఫార్ములా సాధన కమిటీ కన్వీనర్ మాదాసు భాను ప్రసాద్ శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. పండరీపురం ఐటీసీ కంపెనీ సమీపంలో మున్సిపల్ స్కూల్ నిర్మాణం జరిగే ప్రాంతంలో గొయ్యి ప్రమాదం జరిగే అవకాశం పొంచి ఉన్న పట్టించుకునే నాథుడే లేడన్నారు. గొయ్యిని సూచించే విధంగా రేడి యం టేప్ తో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాల్సి ఉన్నా నిబంధనలను పాటించకుండా ప్రమాదాలను ఆహ్వానిస్తున్నారని అన్నారు. పట్ట పగలే ఇలాంటి పరిస్థితి ఉంటే రాత్రిపూట గొయ్యిలో మనుషులు పడకుండా ఎలా ఉంటారని ప్రశ్నించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని తెలిసిన పట్టించుకోవాల్సిన వారు పట్టించుకోవు పోవడం ప్రజల ప్రాణాలతో చెలగా టమాటాడటమేనని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

## పల్లె నిద్ర చేసిన యరపతినేన

మాచవరం,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ భరోసా పేరు తో మాచవరం మండలం వేమవరంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పల్లెనిద్ర చేశారు.

## జయరాం రెడ్డి మల్లెల శివ నాగేశ్వరావు లకు అభినందనలు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్ గా తాటిపర్తి జయరామి రెడ్డి ని ఎన్నుకున్నారు. అలాగే కో-కన్వీనర్ గా మల్లెల శివ నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి వీరిని నియమించారు. ఈ సందర్భంగా జయరామి రెడ్డి మాట్లాడుతూ నియామకాలు సహకరించిన రాష్ట్ర నాయ కులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ



ఈపూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మరజు పల్లితండా,యర్రగుంట తండా,నల్లగొండ తండా లలో తెలుగుదేశం ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని శనివారం టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంచి పెడుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మ్యానిపెస్టో గురించి వివరించారు. ఈసందర్భముగా ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమ ములో జీవి మాట్లాడుతూ టిడిపి జనసేన శ్రేణులు సమన్వ యంతో ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు సూచిం చారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రములో అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు. ఎస్సి, ఎస్టి,బిసి,మైనార్టీ ల కార్పొరేషన్లకు నిధులు ఎత్తివేసి అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచి వారి ఎదుగుదలను పూర్తిగా ఈ జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. ఇక్కడ వైసిపి దొల్లా బాబా మాటలు తప్ప చేతలు లేవు అని శాశ్వత మంచి నీటి పధకాన్ని బొల్లా తూట్లు పొడిచాడని ,అక్రమ వెంచర్లు, మద్యం ఇసుక ,మట్టి మాఫియా వ్యాపారం చేస్తూ వందలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నా రన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ వచ్చిన తరువాత నిత్యావసర ధరలు పెరిగాయని,జగన్ నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై వేల కోట్లకు పైగా భారం మోపారని ఆరోపించారు.

# ముప్పాళ్ళ గ్రామంలో మనఓటు మనజీవి



ఈపూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో మన ఓటు మన జీవి అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు పాల్గొని ఇంటింటికి తిరిగి ఓట్ల వెరిఫికేషన్ చేసి ఓట్లపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓట్ల యొక్క విలువను ఓటర్లకి తెలియజేశారు. ప్రతి ఒక్క ఓటరు ఓట్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని తల్లి,తండ్రి ఓటు ఒక బూతులో,కుమారుడు ఓటు ఒక బూతులో,భార్య ఓటు ఒక బూతులో ఉంటాయనితెలుసుకోవాల్సిన బాధ్యత ఓటర్లకు ఉందని ఆయన తెలియజేశారు. ప్రతి ఓటరు తమ ఓటు యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని ఎప్పటికప్పుడు ఓటును చెక్ చేసుకుంటూ ఉండాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును పోకుండా ఎప్పటికప్పుడు ఓటర్ లిస్టులో తమ ఓటును చెక్ చేసుకుంటూ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇడపలపాటి అన్నమయ్య,జాస్తి బుచ్చారావు,కంచేటి చంద్రారావు,పులుకూరి వెంకట్రావు, పులుకూరి శ్రీనివాసరావు,సూరే కోటయ్య,సూరే వెంకట నరసయ్య,పులుకూరి నాగార్జున,ఓట్ల పాపారావు,పేరం బాలచందర్రావు,బుల్లి శివయ్య,ఒంగోలు నాగేశ్వరరావు, కొలగాని ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత 70వ సహకార వారోత్సవాలు



నూజెండ్ల, మేజర్ న్యూస్: మండల కేంద్రం మైన నూజెండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శనివారం నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా సొసైటీ చైర్పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి అధ్యక్షతన నూజెండ్ల సొసైటీ కార్యాలయంలో వారోత్సవాలు జండా ఆవిష్కరించినారు. అనంతరం నూజెండ్ల సొసైటీ సీఈవో గంగినేని శ్రీనివాస రావు సహకార సభ్యులచే ప్రతిజ్ఞ చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్పర్సన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి మాట్లాడుతూ సహకార ఉద్యమంలో ప్రతి ఒక్కళ్ళు భాగస్వా ములు కావాలని కోరారు. అలాగే సహకార సంఘాల్లో రైతులకి అనేక సబ్సిడీ ఎరువులు మరియు రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయడం జరుగుతుం దన్నారు ఈ అవకాశాలను ప్రతి ఒక్క రైతు ఉపయోగిం చుకొవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ములకలురూ సర్పంచ్ కంచర్ల బాబు వైఎస్ఆర్సిపి సీని యర్ నాయకులు జడ్డ రామయ్య. అమర ఏడుకొండలు. వంగూరు హమయ్య. గాదె నాగార్జున్ రెడ్డి. చిట్టి గురవారెడ్డి. కుందూరి హనుమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లురు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారిని దర్శించుకున్న కంచెటి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: బెల్లంకొండ మండల పరిధిలోని బెల్లంకొండ అడ్డరోడ్డులో గల కోళ్లూరు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానానికి శనివారం పెద్దకూరపాడు నియోజకవర్గ నాయకులు కంచేటి సాయిబాబు దండా నాగేంద్ర లు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి దయవల్ల పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు సుఖః సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, ఉండాలని కోరుకు న్నారు. అనంతరం సర్పంచ్ జగన్ ను పరామర్శ బెల్లం కొండ పరిధిలోని గంగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ అసుల జగన్ ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న సంద ర్భంగా ఆయనను పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ తెలుగు దేశం పార్టీ నాయకులు నల్లమేకల లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు వెన్న సీతారామిరెడ్డి మరియు గాదె సూర్యనారాయణ, కొమ్మినేని సతీష్, కాలువపల్లి శ్రీనివాసరెడ్డి, పీసపాడు వున్నవ తిరుపతిరావు, కంచేటి పెద్దబ్బాయి, గంగాధర్, క్రోసురు తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ మన్సూర్ పాల్గొన్నారు.

## మంత్రి రజిని కమీషన్ల కక్కుర్తితో పేదల సొంతింటి కల దూరం: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మంత్రి రజిని అడ్డగోలు అవినీతి, కమీషన్ల కక్కుర్తితో వేలాదిమంది పేదలకు సొంతింటికల దూరమైన దుస్థితి కలిగిందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట మండలం పసుమర్రు, గుదేవారిపాలెంలో ఉన్న జగనన్న కాలనీలను జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేశ్‌తో కలిసి మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరిట చిలకలూరిపేటలోనే కోట్ల అవినీతి జరిగిందని, మంత్రి రజిని అందినకాడికి దండుకున్నారని ఆయన ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని, ఐ-ప్యాక్ పాలనకు స్వస్తి పలకాలని ప్రజలు నిర్ణయించుకు న్నారని అన్నారు. అభివృద్ధి ప్రాంతీయ పార్టీల వల్ల కాదన్నారు. మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి చేసిన శంకుస్థాపన పట్ల ప్రజలకు ఏమాత్రం నమ్మకం లేదని, ప్రత్యకహోదా విభజన హామీలు అమలు తోనే సాధ్యం అని, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పట్టణ అధ్యక్షుడు షేక్ బాబు ఉన్నారు.

## వ్యక్తి దారుణ హత్య



గురజాల, మేజర్‌న్యూస్ : మండలంలోని కొత్త అంబా పురం గ్రామంలో శనివారం మిట్ట మధ్యాహ్నం వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం రిటైడ్ అసిస్టెంట్ డైరెక్టర్ పత్తి రామారావు (75) ఇంట్లో టీ తాగుతున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు వచ్చి దారు ణంగా హత్య చేసి పరారయ్యారు. సంఘటన విష యం తెలుసుకున్న పోలీసులు పత్తి రామారావు ఇంటి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో హత్య జరిగిందా...? ఆస్తి తగాదాలు కారణమా....? రాజకీయ కోణం ఉందా...? అనే విషయాలలో పోలీసుల దర్యాప్తు ప్రారంభించారు.

## జనసేన, టిడిపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



మాచర్ల, మేజర్‌న్యూస్:మాచర్ల పట్టణంలోని తెలు గుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం జనసేన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణం మాచర్ల రూరల్ ప్రాంతాలకు చెందిన జనసేన టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ అధికార వైసిపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉమ్మడిగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఓటరు నమోదు చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జనసేన పార్టీ నాయకులు పులిహరి, భూసా రామాంజనేయులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే రాష్ట్రాన్ని వైసిపి పాలన నుంచి విముక్తి చేయాలని, ఓటర్ లిస్టు పూర్తి అవగాహన చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోని ప్రజలకు వివరించాల న్నారు. కార్యక్రమంలో సాతులూరి కుమార్, కొమెర దుర్గారావు,నాగూర్ భాష,పఠాన్ బాబు ఖాన్,వజ్రం నాయక్,బండారు కృష్ణవేణి,నేరేటి వీరాస్వామి, గుండాల,శ్రీనివాసరావు,మాచర్ల వాసు, మైన, జనసేన పార్టీ నాయకులు బూస రామాం జనేయులు,పులి హరి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు సన్నద్ధం కండి



పెదకాకాని మేజర్ న్యూస్ : అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8వ, తేదీ నుండి జరిగే రాష్ట్రవ్యాప్త నిరవధిక సన్నిధిలో పెదకాకాని మండలంలోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ పిలుపునిచ్చారు. శనివారం పెదకాకాని సిఐటియు కార్యాలయంలో అంగన్వాడీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కనకవల్లి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కంటే అదనంగా జీతాలు ఇస్తామని, అంగన్వాడీలను నమ్మబలికి ఓట్లు వేయించుకొని ఇప్పుడు తెలంగాణలోని అంగన్వాడీల కంటే ఆంధ్రప్రదేశ్లో తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టం ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదని అన్నారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాన్ని రద్దు చేశారని దళితులుగా ఉన్న అంగడివాడిలకు 200 యూనిట్ల లోపు కరెంటు గతంలో ఉచితంగా ఇచ్చే సౌకర్యాన్ని కూడా నిలిపివేసింది అన్నారు. సెంటర్ల నిర్వహణలో రోజువారి అంగన్వాడీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని నెలనెలా బిల్లులు, సెంటర్ అద్దెలు చెల్లించకపోవడంతో అంగనవాడిలో తమ జీతాల నుంచి ప్రభుత్వానికి పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని అన్నారు. సమస్యలు పరిష్కరించమని అంగన్వాడిల ఆందోళన చేస్తున్న సందర్భంలో గతంలో ఏనాడూ లేని విధముగా తీవ్ర నిర్బంధాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు తమ ప్రభుత్వం కలిగి ఉంటుందని ఇచ్చిన వాగ్దానాన్ని పూర్తిగా వ్యతిరేకంగా ఉందని అన్నారు. అంగన్వాడీలో గత ఏడాది కాలం పలు రూపాలలో పోరాటాలు చేసిన ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదని, సమస్యల పరిష్కారానికి కనీస స్పందన కరువైందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి సమస్యలు పరిష్కారం, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, అంగన్వాడి కేంద్ర పిల్లలకు యూనిఫారం, తల్లిదండ్రులకు అమ్మబడి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి జరిగే సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాతంత్ర వాదులందరూ మద్దతిచ్చి పోరాటం విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మండలంలో అన్ని సంఘాల కార్మికులు, ఉద్యోగులు అంగన్వాడీల పోరాటానికి అండగా ఉండి భరోసా నివ్వాలన్నారు. సమ్మెకు మద్దతు కోరుతూ మండలంలోని వివిధ సెక్షన్ల ప్రజానీకానికి వినతి పత్రాలు ఇవ్వాలని సన్యాకు సన్నాహంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, మండల కేంద్రంలో సమ్మె శిబిరం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో షబనా, తిరుమల, వెంకటేశ్వరమ్మ, నీరజ, ప్రభావతి, ధనశ్రీ, పావని పాల్గొన్నారు.

# అలరించిన నాదస్వర కచేరి.. కూచిపూడి నృత్యం



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ అన్నమయ్య కళావేదికపై శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ రాష్ట్ర సృజనాత్మకత,సంస్కృతి సమితి డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల, గుంటూరు ఆధ్వర్యంలో జరిగిన ఏం.వి. సుబ్బరామయ్య బృందం నాదస్వర కచేరీ వీక్షకులను అలరించింది. అనంతరం శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, అధ్యక్షులు నాట్యాచార్య కే.వీ సుబ్రహ్మణ్యం శిష్య బృంద నృత్య ప్రదర్శన చక్కటి హావభావాలతో సాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి సహాయ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు,విశ్రాంత జస్టిస్ కె.జి.శంకర్ తదితరులు జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు కళాకారులను,అతిధులను ఘనంగా సత్కరించారు.

# "రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు రక్షణ ఏది? : రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోస్టులు పెడితే సామాన్య ప్రజల ఆస్తుల సైతం అటాచ్ చేస్తామని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ బెదిరింపు వ్యాఖ్యలను ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రజల ఆస్తులు కాపాడుకొవాలంటూ వినూత్న రీతిలో స్కిట్ ప్రదర్శిస్తూ పూర్వ కాలంలో ఏవిధంగా నెల మాణిగల్లో పూడ్చిపెట్టుకునేవారో అదే పరిస్థితిని రాష్టంలో తిరిగి వైకాపా ప్రభుత్వం వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తీసుకొచ్చారని ట్రంకు పెట్టెలో వివిధ రకాల సామానులు ఆస్తులు పూడ్చి పెట్టి జరుగుతున్న పరిస్థితులను ఎండగట్టారు. తొలుత ఆస్తులు దాచేందుకు గుంతలు తీస్తున్న తెలుగుయువత నేతలను ఓ వ్యక్తి వచ్చి ఏమి చేస్తున్నారు అని అడగగా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ లేచి ఆస్తులు దాచుకుంటున్నాం అని చెప్పారు ,ఇంతలో మరొకరు తమ వద్ద ఉన్న ఇత్తడి కలశాన్ని ట్రంకు పెట్టాలో పెట్టాలని కోరగా మరొకరు వచ్చి రాగీ చెంబులను ఇచ్చారు అంతలో మరొకరు వచ్చి పాత రబ్బరు చెప్పులను వెళ్లిపోయిన జాకీ పరిశ్రమకు గుర్తుగా చిరిగిన జాకీ లోదుస్తులు, గోచి గుడ్డలను పెట్టెలో పెట్టారు అనంతరం మరో పెద్ద వయస్సు గల వ్యక్తి వచ్చి తాను కొత్తగా ఆస్థి కొనుకున్నానని వాటితోపాటు పూర్వీకుల ఆస్థి పాత్రలను ఇవ్వగా ఏంటి జిరాక్సులు ఇస్తున్నావ్ అసలు పత్రాలు ఎవని ప్రశ్నించగా అసలు పత్రాలు ప్రభుత్వం సచివాలయంలో ప్రభుత్వం దగ్గర ఉంచుకున్నారని కనీసం ఇవైనా భద్రపరచాలని కోరారు. ఇంతలో మరొకరువచ్చి రెండు ఖరీదు అయిన మద్యం సీసాలను ఇవ్వగా ఇదేంటి అని యువనేతలు అడగగా ప్రభుత్వం సొంత మద్యంతో పాటు విదేశీ మద్యం పైన కూడా రేట్లు అమాంతం ఈ రోజు నుండి పెంచారని అందుకే దాచుకుంటున్నానని బదులివ్వగా అన్ని ట్రంక్ పెట్టెలో పెట్టి గుంత తవ్వి పూడ్చి పెట్టి బద్దపరిచేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గతకొంత కాలంగా సిఐడి విభాగం ప్రవర్తిస్తున్న తీరు సమాజంలో ఎన్నో అపోహలు భయాందోళనకు గురిచేస్తున్నదని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ పబ్లిక్ సెర్వెంట్ అన్నవి షయాన్ని గుర్తెరిగి పని చెయ్యాలె గాని ముఖ్యమం త్రి వద్ద స్వామి భక్తి కోసం భావప్ర కటనా స్వేచ్ఛను హరిస్తూ పౌరలు ను భయభ్రాంతులకు గురిచేసే విధంగా పని చేయరాదని భవిష్య త్లో పదవీవి రమణ అనంతరం తరువాతి తరాల వారి ముందు తలదించుకుని అంతర్మ ధనం చెందాల్సి వస్తుందని కావున మనసా క్షికి అనుగుణంగా విధినిర్వహ ణలో కర్తవ్యాన్ని శ్రద్ధాశక్తులతో అంతఃక రణశుద్ధితో పని చెయ్యలేగాని అధికార పార్టీకి కొమ్ము కాసేవిధంగా ప్రభ్యుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఆస్తులు అటాచ్మెంట్ చేస్తామనడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు ,జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్.జిల్లా అధికార ప్రతినిధి షేక్ షకూర్,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు ,కార్యదర్శులు ఈదర త్రినాద్, మాచవరపు దాసు, టిడిపి నాయకులు కొల్లి నాగుల్, తెలుగుయువత నాయకులు బుల్లా కుమార్ బాబు, చిక్కాల శివరామ కృష్ణ,సంపత్, ఉపేంద్ర తథితరులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

# "రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు రక్షణ ఏది? : రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పోస్టులు పెడితే సామాన్య ప్రజల ఆస్తుల సైతం అటాచ్ చేస్తామని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ బెదిరింపు వ్యాఖ్యలను ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రజల ఆస్తులు కాపాడుకొవాలంటూ వినూత్న రీతిలో స్కిట్ ప్రదర్శిస్తూ పూర్వ కాలంలో ఏవిధంగా నెల మాణిగల్లో పూడ్చిపెట్టుకునేవారో అదే పరిస్థితిని రాష్టంలో తిరిగి వైకాపా ప్రభుత్వం వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తీసుకొచ్చారని ట్రంకు పెట్టెలో వివిధ రకాల సామానులు ఆస్తులు పూడ్చి పెట్టి జరుగుతున్న పరిస్థితులను ఎండగట్టారు. తొలుత ఆస్తులు దాచేందుకు గుంతలు తీస్తున్న తెలుగు యువత నేతలను ఓ వ్యక్తి వచ్చి ఏమి చేస్తున్నారు అని అడగగా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ లేచి ఆస్తులు దాచుకుం టున్నాం అని చెప్పారు, ఇంతలో మరొకరు తమ వద్ద ఉన్న ఇత్తడి కలశాన్ని ట్రంకు పెట్టాలో పెట్టాలని కోరగా మరొకరు వచ్చి రాగీ చెంబు లను ఇచ్చారు అంతలో మరొకరు వచ్చి పాత రబ్బరు చెప్పులను వెళ్లిపోయిన జాకీ పరిశ్రమకు గుర్తుగా చిరిగిన జాకీ లోదుస్తులు, గోచి గుడ్డలను పెట్టెలో పెట్టారు అనంతరం మరో పెద్ద వయస్సు గల వ్యక్తి వచ్చి తాను కొత్తగా ఆస్థి కొనుకున్నానని వాటితోపాటు పూర్వీకుల ఆస్థి పాత్రలను ఇవ్వగా ఏంటి జిరాక్సులు ఇస్తున్నావ్ అసలు పత్రాలు ఎవని ప్రశ్నించగా అసలు పత్రాలు ప్రభుత్వం సచివాలయంలో ప్రభుత్వం దగ్గర ఉంచుకున్నారని కనీసం ఇవైనా భద్రపరచాలని కోరారు. ఇంతలో మరొకరువచ్చి రెండు ఖరీదు అయిన మద్యం సీసాలను ఇవ్వగా ఇదేంటి అని యువనేతలు అడగగా ప్రభుత్వం సొంత మద్యంతో పాటు విదేశీ మద్యం పైన కూడా రేట్లు అమాంతం ఈ రోజు నుండి పెంచారని అందుకే దాచుకుంటున్నానని బదులివ్వగా అన్ని ట్రంక్ పెట్టెలో పెట్టి గుంత తవ్వి పూడ్చి పెట్టి బద్దపరిచేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గతకొంత కాలంగా సిఐడి విభాగం ప్రవర్తిస్తున్న తీరు సమాజంలో ఎన్నో అపోహలు భయాందోళనకు గురిచేస్తున్నదని సిఐడి చీఫ్ సంజయ్ కుమార్ పబ్లిక్ సెర్వెంట్ అన్నవిషయాన్ని గుర్తెరిగి పని చెయ్యాలె గాని ముఖ్యమంత్రి వద్ద స్వామి భక్తి కోసం భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తూ పౌరలును భయభ్రాంతులకు గురిచేసే విధంగా పని చేయరాదని భవిష్యత్లో పదవీవిరమణ అనంతరం తరువాతి తరాల వారి ముందు తలదించుకుని అంతర్మధనం చెందాల్సి వస్తుందని కావున మనసాక్షికి అనుగుణంగా విధినిర్వహణలో కర్తవ్యాన్ని శ్రద్ధాశక్తులతో అంతఃకరణశుద్ధితో పని చెయ్యలేగాని అధికార పార్టీకి కొమ్ము కాసేవిధంగా ప్రభ్యుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఆస్తులు అటాచ్మెంట్ చేస్తామనడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు ,జిల్లా ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ .జిల్లా అధికార ప్రతినిధి షేక్ షకూర్,కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు ,కార్యదర్శులు ఈదర త్రినాద్, మాచవరపు దాసు, టిడిపి నాయకులు కొల్లి నాగుల్, తెలుగుయువత నాయకులు బుల్లా కుమార్ బాబు, చిక్కాల శివరామ కృష్ణ,సంపత్, ఉపేంద్ర తథితరులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

# ఏసీ లా కళాశాలలో యధావిధిగా ప్రవేశాలు కల్పిస్తున్నాం



గుంటూరు మేజర్ న్యూస్ : ఏసీ లా కళాశాలలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో యధావిధిగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ జి. ఎలీషా తెలిపారు. శనివారం ఏసీ లా కళాశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎలీషా మాట్లాడుతూ ఏపీ ఉన్నత విద్య ఫీజుల నియంత్రణ కమిషన్కు తమ కళాశాల నుంచి సకాలంలో ఫీజుల వివరాలను సమర్పించకపోవడంతో కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి లా-సెట్ కౌన్సెలింగ్ నుంచి కళాశాలను తొలగించిందని చెప్పారు. అయితే గత ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరుతో జరిగిన నష్టాన్ని గుర్తించిన కళాశాల యాజమాన్యం ఫీజుల నియంత్రణ కమిషన్ కోరిన వివరాలను సమర్పించినట్లు వివరించారు. దీంతో పాటు తమ కళాశాలలో లా-సెట్ ద్వారా యధావిధిగా ప్రవేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా అనుమతించాలని కోరుతూ, ఇటీవల హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్పై కళాశాలకు అనుకూలంగా తీర్పు వచ్చిందని చెప్పారు. మైనార్టీ విద్యాసంస్థగా ఉన్న ఏసీ లా కళాశాలలో లా-సెట్ కౌన్సెలింగ్ ద్వారా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ మేరకు ఈనెల 30 నుంచి తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ విషయమై కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తరగతులు, పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. 49 ఏళ్ల చరిత్ర కలిగిన ఏసీ లా కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను వచ్చే ఏడాది జనవరి-ఫిబ్రవరి మధ్య ఘనంగా నిర్వహించేందుకు ఏఈఎల్సీ సన్నాహాలు చేస్తోందని, కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ వంతు భాగస్వామ్యం అందించాలని కోరారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ అమృత వర్షిణి, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్ పాల్గొన్నారు.

## నేడు పొన్నూరులో యుటిఎఫ్ 49వ జిల్లా నూతన సాధారణ కౌన్సిల్ సమావేశం

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా శాఖ 49వ జిల్లా నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం పొన్నూరు జేఎంఆర్ ఫంక్షన్ హాలులో కామ్రేడ్ గరికపాటి శ్రీనివాస్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 9.30 నిమిషాలకు ప్రారంభమవుతుందని యుటిఎఫ్ గుంటూరు జిల్లా శాఖ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, ఎస్ టి ఎఫ్ ఐ పతాకా విష్కరణ యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎన్ కుసుమ కుమారి, యుటిఎఫ్ పతాకావిష్కరణ యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి మోహన్రావు ఆవిష్కరిస్తారని తెలియజేసింది. ఈ సభను కామ్రేడ్ కొసరాజు హరికృష్ణ బాబు సభా వేదిక పై ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొంటారు. ఈ సభకు జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు బి ఆదిలక్ష్మి అధ్యక్షతవిస్తారు. అనంతరం ఉదయం 11:30 నిమిషాలకు ప్రతినిధుల సభ జరుగుతుంది. అలాగే నివేదికలు, చర్చ, ఆమోదం, తీర్మానాలు, నూతన కమిటీ ఎన్నికలు జరుగుతాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామీణ క్రీడా ఆణిముత్యాలను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యం



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రతిభ ఉండి ప్రోత్సాహకానికి నోచుకోని గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసి వారిని క్రీడా ఆణిముత్యాలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిత్యంతో ఉందని గుంటూరు కృష్ణా జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని వెనిగండ్ల శ్రీ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న 67వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఆటల పోటీలలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ ఎంపికల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్ప లతా రెడ్డి తొలుత క్రీడాకారుల నుండి క్రీడా వందనాన్ని స్వీకరించారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి కల్ప లతా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ఎంత ప్రోత్సాహం ఇస్తుందో దానికి సమానంగా క్రీడలకు కూడా ప్రోత్సాహకాలని అందజేస్తుందని విద్యార్థులు ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకొని మంచి క్రీడాకారులుగా రాణించాలని కోరారు నాడు నేడు కార్యక్రమంతో రాష్ట్రంలోని విద్యాసంస్థల రూపురేఖలను మార్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాతీయస్థాయిలో విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నారని తెలిపారు విద్యార్థులు తాము సాధించిన క్రీడా విజయాలను భవిష్యత్ తరాలకు అందించే విధంగా ఉండాలని పేర్కొన్నారు దేశ భవిష్యత్తు విద్యార్థుల పైన క్రీడాకారుల పైన ఆధారపడి ఉందని తెలిపారు ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు రాష్ట్ర నలుమూలల నుంచి 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను మంచి ఆతిథ్యం ఇచ్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ఉపాధ్యాయులకు వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు క్రీడలతో మానసిక ఉల్లాసం ఏకాగ్రత ఆరోగ్యం చేకూరుతుందని విద్యార్థులు తప్పక క్రీడలను జీవితంలో ఒక భాగంగా స్వీకరించాలని కోరారు కార్యక్రమంలో స్పోర్ట్స్ రీజనల్ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా స్టేట్ అబ్జర్వర్ ప్రతాప్ రెడ్డి పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు పిడి మస్తాన్ రెడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## భరత మాత పూజా దినోత్సవ వేడుకలు

**– నేటి నుంచి జనవరి 25 వరకు**



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కల్యాణమండపం వేదికగా నేటి నుంచి 2024 జనవరి 25 వ తేదీ వరకు ప్రతి ఆదివారం సంస్కారభారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర బాబు, కార్యవర్గం ఆధ్వర్యంలో భరత మాత పూజ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.భావి భారత పౌరుల్లో దేశ భక్తిని పెంపొందిచేందుకు ప్రతి ఏడాది పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థుల కు పలు రంగాలలో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.విజేతలకు బహుమతులను జనవరి 26న అతిథుల చేతులమీదుగా బహుకరించనున్నట్లు తెలిపారు.ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు క్విజ్ , వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీధర్ తెలిపారు.

# జమునపై డాక్యుమెంటరీ ఫిలిం తీసేందుకు సన్నహాలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ప్రముఖ హీరోయిన్ స్వర్గీయ జమునపై డాక్యుమెంటరీ ఫిల్మ్ తీసేందుకు సన్నహాలు చేస్తున్నట్లుగా దుగ్గిరాల గ్రామంనకు. చెందిన సీనియర్ నాయకురాలు జంపాల కుసుమకుమారి తెలిపారు. దుగ్గిరాల గ్రామంలో. తన చిన్ననాటి స్నేహితురాలు జమునతో కలసి చదువుకున్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను శనివారంసందర్శించి ప్రధానోపాధ్యాయురాలు. శో భాదేవితో పాఠశాల పూర్వ విద్యార్థిని జంపాల కుసుమకుమారి ముచ్చటించారు. స్వర్గీయ జము నతో కలిసి తిరగటం బాలికల పాఠశాలలో చదు వు కొనసాగించడం తదితర విషయాలపై శోభ దేవి వద్ద చర్చకు వచ్చినట్లు తెలుస్తుంది. జమున దుగ్గిరాలలోనే నివాసం ఉంటూ బాలికల పాఠశాలలో ఇద్దరం కలిసి చదువుకున్నామ. తరగతి గదులను, గదులలోకివెళ్లి కూర్చున్న ప్రాంతాన్ని పాఠశాల హెచ్ఎంకు వివరించారు. ఆనాటి పాఠశాలస్థితిగతులను ప్రస్తుత పాఠశాల. స్థితిగ తులను బేరీజు వేసుకు న్నార. పాఠశాల ఉత్తీర్ణత శాతం అడిగి తెలుసుకు న్నారు. పాఠశాల విద్యార్థు.నులు సమాజం పట్ల పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో మెలిగే విధం గా విద్యార్థు. నులను తీర్చిదిద్దుతున్నారని సాంస్కృ త కార్యక్ర మాలు పట్ల మీరు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని పాఠశాల హెచ్ఎం శోభా దేవిని అభినందించారు. పాఠశాల విద్యార్థు.నులు క్రమశిక్షణ తో మెలుగుతున్నారని చదువు. తోపాటు ఆటపాటల యందు ముందుంటు న్నారని అన్నారు. పాఠశాలలో ఉత్తీర్ణతో పాటు వాతావరణం కూడా చాలా ఆహ్లాదకరంగా ఉందని ,విద్యార్థు.నులలో క్రమశిక్షణ పెంపొందించడం చాలా అభినందించదగ్గ విషయమని పాఠశాల .కూడా చాలా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దినట్లు స్పష్టంగా కనిపిస్తుందని పాఠశాల హెచ్ఎంను అభినందించారు. పాఠశాలలో విద్యను కొనసాగిం చిన తన చిన్ననాటి స్నేహితురాలు జమున నకు సంబంధించిన డాక్యుమెంటరీ ఫిల్ము తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా పాఠశాల పూర్వ విద్యార్థిని జంపాల కుసుమకుమారి తెలిపారు.

# అసత్య ప్రచారాలతో అధికారంలోకి రావాలని జగన్ ప్రయత్నం చేస్తున్నాడు

మంగళగిరి మేజర్ న్యూస్: అసత్య ప్రచారాలతో అధికారంలోకి రావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి అన్నారు. మంగళగిరి పట్టణ 9,6 వార్డు లో క్లస్టర్ 9 బూత్ నెంబర్ 162,163 పరిధి లో (ఎల్బీనగర్) జరిగిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తమ్మిశెట్టి జానకి దేవి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ గ్యారంటీ పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అసత్య ప్రచారాలు మొదలు పెట్టిందని, జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం లో ఇంటి ఇంటికి అబద్ధపు ప్రచారాలు మొదలు పెట్టిందని అన్నారు. వెయ్యని రోడ్లు వేసినట్టు, కట్టని భవనాలు కట్టినట్టు, ప్రజలకు అందని సంక్షేమ పథకాలు అందినట్టు ప్రజలకు తెలియజేస్తూ మరల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి అర కొర సంక్షేమంతో రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని రాష్ట్ర భవిష్యత్ అంధకారం అయిపోయిందని ధ్వజమెత్తారు. ఈ తుగ్లక్ పాలన లో పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసే పరిస్థితి



లేదని, ప్రభుత్వ ఆస్తులను సైతం తాకట్టు పెట్టేస్తుందని రాష్ట్రంలో యువత భవిష్యత్తు నాశనం అయిపోయిందన్నా రు. ప్రజలు అంతా అప్రమత్తం గా ఉండాలని ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని శాశ్వతం గా తరిమి వెయ్యాలని జానకి దేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మంగళగిరి నియోజకవర్గ 9 కస్టర్ ఇంచార్జ్ గోవాడ దుర్గారావు, రాష్ట్ర సాధికార సమితి (కృష్ణ బలిజ) సభ్యుడు అన్నం నాగబాబు, బూత్ ఇంచార్జిలు నందం బాబురావు, బిట్రా నాగరాజు, పందిరి వెంకటనారా యణ, కోవిలాకర్ రామకృష్ణ, ఆకురాతి కోటేశ్వ రరావు, రాజవరపు తేజస్వి, సుంకర నరసింహా రావు, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు అవసరం : శివ ఉమాపతి



మంగళగిరి మేజర్ న్యూస్ : పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలు దేశ పురోగతికి దోహదపడతాయని, ఆదిశగా యువ శాస్త్రవేత్తలు, పరిశోధన రంగ విద్యార్థులు అడుగులువేయాలని ఐఐఎస్సీ (బెంగుళూరు) సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ శివ ఉమాపతి సూచించారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివ ర్సిటీలో శనివారం మధ్యాహ్నం ఏడో రీసెర్చ్ డే వేడుకలు జరిగాయి. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి రీసెర్చ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దృశ్యమాధ్యం పద్ధతిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ శివ ఉమాపతి పరిశోధన రంగ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. శాస్త్రీయ పరిశోధనలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా అండర్గ్రాడ్యుయేట్ స్టడీస్లో పరిశోధనల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలు విస్తృత పరిచేందుకు యూనివర్సిటీ చేస్తున్న కృషిని వైస్చాన్సలర్ మనోజ్కుమార్ అరోరా తన ప్రసంగంలో వివరించారు. అనంతరం యూనివర్సిటీ రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజితాబా వర్సిటీ పరిశోధన ప్రగతి వేదికలను ప్రకటించారు. అనంతరం పరిశోధనలకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేపర్ ప్రజెంటేషన్ పోటీల్లో విజేతలైన పరిశోధన రంగ విద్యార్థులకు బంగారు, రజత పతకాలు అందజేశారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీతోపాటు, వివిధ యూనివర్సిటీల విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. 33 మందికి బంగారు పతకాలు, 26 మందికి రజత పతకాలు లభించాయి. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపద్ద, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ రాజపాండ్యన్, డాక్టర్సునిల్ చినదొరై, డాక్టర్ మంజుల, ప్రొఫెసర్ జయ శీలన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణరావు దంపతులు

పెదకాకాని మేజర్ న్యూస్ : శనివారము ఉదయం గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణారావు దంపతులు శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేసినారు. ఆలయ అధికారులు, పాలక మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, పాలకండలి సభ్యులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోఛ్ఛారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ



సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము ఆం ధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాద ములను ఆలయ సిబ్బంది, పాలక మండలి ఛైర్మన్, సభ్యులు అందజేసినారు.

# కార్తీక ఆది,సోమవారముల భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ప్రాంగణములో ప్రత్యేక ఏర్పాట్లు



పెదకాకాని మేజర్ న్యూస్ : పరమశివునికి అత్యంత ప్రీతికర కార్తీకమాసమున పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఆదివారము, సోమవారములలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. కార్తీకమాస పర్వదినములలో భక్తులకు స్వామి వారి దర్శనము త్వరితగతిన దర్శించుకొనుటకు, అభిషేకములు చేయించుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు, భక్తులకు సులభతరంగా సమాచారము తెలుసుకొనుటకు ఆలయ ప్రాంగణములో సమాచారము తెలుపు ఫ్లెక్సీ బోర్డులను మరియు సమాచార కేంద్రమును ఆలయ ప్రదేశములలో ఏర్పాటు చేసినట్లు, క్యూలైనులలో ఉన్న భక్తులకు త్రాగు నీరు, పాలు, మజ్జిగ అందించబడునని తెలిపారు. ఆలయ ప్రాంగణము క్యూలైనులలో పెండ్యాల్స్ (పందిళ్ళు) ఏర్పాటు చేసినారు. ఆలయమునకు విచ్చేయు భక్తుల వాహనములు పార్కింగ్ చేసుకొనుటకు దేవస్థానము వారు కేటాయించిన ప్రదేశముల నందు వాహనములను పార్కింగ్ చేసుకొని దేవస్థానము వారికి సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా శాంతి భద్రతలు మరియు ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుశాఖ వారిని మరియు అగ్నిమాపకశాఖ వారిని, పంచాయితీశాఖ వారిని మరియు ఆరోగ్యశాఖల సిబ్బంది సేవలు వినియోగించుకొనుట జరుగునని దేవస్థాన సహాయకమీషనరు యన్. శ్రీనివాసరెడ్డి పాలక మండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపినారు. ఆలయ ప్రాంగణములో ఆది, సోమవారములు, పర్వదినముల నందు స్థానిక వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా భక్తులకు అవసరమైనప్పుడు ఉచిత వైద్య సదుపాయములు అందించబడునని, కార్తీకమాసము పర్వదినములైన పౌర్ణమి పర్వదినము రోజున కోటి దీపోత్సవ కార్యక్రమము నిర్వహించబడునని, కార్తీక పర్వదినములలో ఆలయము ప్రత్యేక పూల అలంకారము, ఆలయ గాలిగోపురము, ప్రాకార మండపములు విద్యుత్ దీపాలంకరణ చేసినారు. కావున భక్తులందరూ కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొన వలసినదిగా దేవస్థాన సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి యన్.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలి

**రాష్ట్ర గ్రంథాలయ డిప్యూటీ డైరెక్టర్ షేక్ పీర్ అహమ్మద్**

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పాత పొన్నూరులోని పొన్నూరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో56 వ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర గ్రంథాలయ డిప్యూటీ డైరెక్టర్ షేక్ పీర్ అహ్మద్, కార్యదర్శి ఝాన్సీ లక్ష్మీ పాత పొన్నూరు శాఖ గ్రంథాలయంను ఆకస్మిక తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ షేక్ పీర్ అహ్మద్ గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రంథాలయంలోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయాల పై ప్రజలు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సోషల్ మీడియా వల్ల పాఠకులు తగ్గారని మేధస్సు జ్ఞానం పుస్తకాలు చదివితే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. గ్రంథాలయ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని శివాలయంలో భారీ బందోబస్తు



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక్ ఆదివారం సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయంలో ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టినట్లు పెదకాకాని సిఐ బండారు సురేష్ బాబు తెలిపారు భక్తుల వాహనములను ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్లలో ఉండే విధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తోపులాటలు సంభవించకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ లను మోహరించినట్లు ఆయన తెలిపారు వీఐపీలకు ప్రత్యేక దర్శనంతో పాటు సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం త్వరగా నడిపే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఆలయ సిబ్బంది స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో వారి సమన్వయంతో ఆర్థిక ఆదివారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని పోలీసులకు సూచించినట్లు తెలిపారు.

# వేగంగా జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు : శివ నాగ మనోహర్ నాయుడు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గతంతో పోల్చితే ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం మేయర్ ఎ.టి అగ్రహారం రోడ్డు విస్తరణ పనులను స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నగర పాలక సంస్థ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, నగరంలో ఏ.టి అగ్రహారం రోడ్డు ఎంతో ప్రధానమైనదని, సదరు రోడ్డు పల్నాడు ప్రాంతం నుండి గుంటూరు నగరంలోకి ప్రవేశించు వాహనాలకు ఎంతో అనువుగా ఉంటుందని, కావున స్థానిక ప్రజల చిరకాల వాంఛ మేరకు 13 కోట్లతో 80 అడుగుల మేర రోడ్డు విస్తరణ చేపట్టి, రోడ్డు మరియు డ్రైన్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్డు విస్తరణలో మొత్తం 182 గృహాలు ఉండగా, వాటిలో సుమారు 170 గృహాల వారు స్థలం ఇచ్చు టకు అంగీకరించారని, మిగిలిన గృహాలలో కొందరు కోర్టుకు వెళ్ళుట వలన రోడ్డు నిర్మాణ పనులు ఆగాయని, వారిని కూడా ఒప్పించి, రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సదరు రోడ్డును విస్తరించి, సెంటర్ డివైడర్ ఏర్పాటు చేసి, స్ట్రీట్ లైటింగ్ మరియు డ్రైన్లను నిర్మించి ఆధునిక హంగులతో తీర్చిదిద్దుట జరుగు తుందన్నారు. గుంటూరు నగరంలో తమ పాలక వర్గం ఏర్పడ్డాక, ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశయాల మేరకు కుల మత మరియు పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 వరకు యు.జి.డి పేరుతో గుంటూరు నగరాన్ని గుంటలూరుగా మార్చారని, తమ పాలక వర్గం ఏర్పడ్డాకే ఆ గుంటలను కూడా పూడ్చి చదును చేయుట జరిగిందన్నారు. గుంటూరు నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, నగరంలో అనేక రోడ్లను విసరిస్తున్నామని, వాటిలో ముఖ్యంగా ఎ.టి అగ్రహారం రోడ్డు,పలకలూరు రోడ్డు,రామనామక్షేత్రం రోడ్డు,కొత్తపేట శివాలయం రోడ్డు, కె.వి.పి కాలనీ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో ఎక్కువ శాతం రోడ్ల పనులు పూర్తి చేయుట జరిగిందన్నారు. టి.డి.పి మరియు జనసేన వంటి పార్టీలు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రజలు వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారిని మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అందుగుల సంతోష్,పడాల సుబ్బారెడ్డి,అచ్చాల వెంకట్ రెడ్డి,అడక పద్మావతి,నగర పాలక సంస్థ యస్.ఈ భాస్కర్ రావు,ఈ.ఈ సుందర రామి రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు, వై.యస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇప్పటంలో కేంద్ర బృందం పర్యటన



తాడేపల్లి మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఇప్పటంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సెంటున్నర స్థలాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పేద ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కేంద్ర హౌసింగ్ డిపార్ట్మెంట్ రీజనల్ కో ఆర్డినేటర్ సునీల్ ఫరూక్ తన బృందంతో శుక్రవారం పరిశీలించారు. ఇప్పటంలో మొత్తం 35 మందికి ఇళ్ల స్థలాలను కేటాయించగా అందులో ఇప్పటికే 28 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారు. పూర్తయిన నివాసాల గృహిణులతో సునీల్ ఫరూక్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా సొంత ఇల్లు లేనివారికి ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం ఏర్పాటు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారని, ఆంధ్రప్రదేశ్లో జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన ఇళ్లు చాలా అందంగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం ఇళ్లు నిర్మించుకోవడానికి 1లక్షా 75 వేల నగదు అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాన్ని ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయాలైన కరెంటు, రోడ్లు, మంచి నీటి సౌకర్యాలు కల్పిస్తోందని, ఇక్కడకు వచ్చిన తరువాత లబ్ధిదారులతో చర్చించగా రాష్ట్ర ప్రభుత్వం 30 వేల రూపాయల నగదుతో పాటు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు 12 వేల రూపాయలు, డ్వాక్రా సంఘాల నుండి మరికొంత నగదు అందజేస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్మించిన ఇళ్లు చాలా అందంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు మనీష్, ఎపి సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారి నాగభూషణం, ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. వేణుగోపాలరావు, రిటైర్డ్ యస్సి వెంకటరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ డిపార్ట్మెంట్ భాస్కర్, హౌసింగ్.ఇ.కె. రామమోహనరావు, పంచాయితీ సెక్రటరి ప్రసాద్, వైఎస్సార్సీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి, లచ్చి తులసీదాస్, హౌసింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని గుంతలమయం చేసిన జగన్ రెడ్డి - కోవెలమూడి రవీంద్ర, గాదే, బోనబోయిన విమర్శ



గుంటూరు, మేజర్ న్యూస్ : దుర్మార్గుడు "ఏపీ నీడ్స్ జగన్" అంటున్నాడు ఎందుకు రోడ్లు ధ్వంసం చేసి, గుంతల మయం చేసినందుకా అంటూ గుంటూరు పశ్చిమ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్, గాదె వెంకటేశ్వరావు విమర్శించారు. శనివారం గుంటూరు ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డులో "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది' పేరుతో టీడీపీ- జనసేన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నిరసన కార్యక్రమంల్లో పెద్దఎత్తున పాల్గొన్న టీడీపీ-జనసేన శ్రేణులు పాల్గొన్నాయి. నగరంలో అంతర్గత రహదారుల నుంచి ప్రధాన రహదారులు వరకు గుంతల మయంగా మారిపోయాయని, గుంతల రోడ్లపై నిలబడి సెల్ఫీలు తీసి నిరసన తెలిపారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం ...గుంతల రాజ్యం గుంతల రాజ్యం అంటూ నినాదాలు చేసారు . జగన్ పాలన మొత్తం అవినీతిమయంగా మారిపోయిందని,నేతలు సైతం దోచుకోవడంలో నిమగ్నమై పోయారంటూ విమర్శించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ... కోవెలమూడి రవీంద్ర(నానీ) మాట్లాడుతూ.... ఏటి అగ్రహారంలో రోడ్డు గుంతలు పడి డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యింది.మురుగునీరు మెయిన్ రోడ్డు మీద పారి అధ్వానంగా ఉంది. దీని వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. స్థానిక ప్రజలు ఇసుక పోసుకున్న జగన్ రెడ్డి అండ్ కో కు శిస్తు కట్టవలసివస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. రానున్న రోజుల్లో గుంటూరు నగర ప్రజలు జగన్ రెడ్డిని ఇదే గుంతల్లో పాతిపెడతారు.

**గాదె వెంకటేశ్వరావు :-** టీడీపీ జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా రాష్ట్రంలో ఉన్న రోడ్ల దుస్థితిని ప్రపంచం దృష్టికి తీసుకొని రావాలనే పిలుపుతో ఈ రోజు పశ్చిమ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాము. గుంటూరులో రోడ్లు యెంత అధ్వానంగా ఉన్నాయి. మరి ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలో వర్షం లేకుండానే ఈ రోడ్ల మీద నడలేకపోతున్నారు. ఏపీ ప్రజలు జగన్ ను వద్దని అనుకుంటున్నారు.

బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.... ఈ మధ్య కాలంలో రోడ్లు వెడల్పు పేరుతో ఇళ్లను పడగొట్టారు. ఇందులో వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారో వారి ఇళ్లను 100% కొట్టేసారు. వైసీపీ అనుకూల వారి ఇళ్లను నామమాత్రంగా పడేసారు. టీడీఆర్ బాండ్లు ఇవ్వకుండా ప్రజలను వేధిస్తు న్నారు. గుంటూరు రోడ్లను గుంతలుగా మార్చిన జగన్ రెడ్డిని గుంతల్లో పూడ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కురంగి శ్రీనివాస్, మహబూబ్ సుభాని, దాసరి రమణ, షేక్ బాబు, జనసేన నేతలు నారదాసు ప్రసాద్, నాగరాజు శ్రీధర్, అడపా మాణిక్యాలరావు, దాసరి వెంకటేశ్వరావు, నక్కల వంశి, టీడీపీ, జనసేన నేతలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.